# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: ఎమ్మెల్యే పులివర్తి


సంపుటి:02 సంచిక:71 ఆదివారం అక్టోబర్ 27, 2024 పేజీలు :10 వెల:రూ 5/-

published from Ananthapuramu, Kadapa, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# ఏది అక్రమం.. సక్రమం..









**ఇంటి అనుమతి తో షెడ్ నిర్మించకోవచ్చా..**
ఐరన్ యార్డ్ లో అనుమతులు ఎవరిచ్చారు..
**చలనాతో షెడ్ లు నిర్మించుకోవచ్చా...**
ఆ ప్రసాద్ దోచుకున్నాడు...ఈ ప్రసాద్ చూసాడు..
**గంధం అందరికి గంధం పూస్తే...**
ఈ సిటీ ప్లానర్ ప్రసాద్ చక్కగా సరిచేస్తుంటే..
**43 వ డివిజన్ లో అక్రమాలు చూడతరమా..**
ఆయనతో వీరికి ఆమ్యామ్య లు ఉన్నాయా..
**కూటమిలో కూడా వైసీపీదే హవానా**
ధ్యాన చంద్రగారు మీ దగ్గర సమాచారం ఉందా..
**మీ ప్రక్కనే అవినీతి పరులుంటే...**
ప్రక్షాళన సాధ్యమే అనుకుంటున్నారా..
**ప్రసాద్ ల అవినీతి పాచిపోయినట్లేనా..**
పురపాలక శాఖలో అవినీతి పురుగులకు మందు లేదా..
**సమీక్షలు కేవలం చప్పట్లు కొట్టుకోవడానికేనా..**
కమిషనర్ గారు కాగితాలు చూడండి..

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

పట్టణంలో అక్రమ నిర్మాణాలు పై పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని అక్రమాలు ఎక్కడ జరిగినా ఉపేక్షించేది లేదని అందుకు సచివాలయ సిబ్బంది తో అనుసరించాలనిపురపాలక శాఖ కమిషనర్ సమీక్ష లో తెలియపరచడం జరిగింది. ఇది విన్న పురపాలక ప్రజలు అవునా అని పక్కున నవ్వుకుని ముక్కున వేలేసుకుంటున్నారు.

అవినీతి అంతా పట్టణ ప్రణాళిక శాఖలోనే ఉంటే అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోసేది వారే అయితే ఇంకెక్కడా అక్రమాలు కట్టడి చేస్తారని కమిషనర్ మాటలపై పెదవి విరుస్తున్నారు ప్రజలు. ఏమున్నది ఏమున్నది ఎటూ చూసిన అవినీతి అక్రమ కట్టడాలే అగుపిస్తోంటే అందుకు కనీస చలానా లు కూడా కట్టించకుండానే కట్టడాలకు అనుమతులు ఇస్తూ కాసులు లాక్కుంటే కట్టడి చేసే వారు ఇంకేవరన్నది అర్థం చేసుకోవచ్చు.

మిగతా 2లో





# తప్పిపోయిందా..?

-రాజకీయ నాయకుల అడుగులకు మడుగులు నొక్కుతోందా..
-లేక నాలుగో స్తంభమే నడివీదిలో నాట్యమాడుతుందా..
-చేష్టలుడిగి సిగ్గువిడిచి గతి తప్పతోందా...
-అసలు వదిలి నకిలీల కి ప్రాధాన్యాత ఇవ్వడమేమిటీ...
-ఇదేనా అధికారుల చిత్తశుద్ధి ..
-ఇప్పడున్నది జర్నలిజమేనా...
-జర్నలిజమే అయితే ఇంత దిగజారి ఎందుకు పోయింది...
-జర్నలిజంను యర్నలిజం... బ్రోకరిజం.. బ్లాక్ మెయిలిజం గా మార్చిందెవరు..
-ఎందుకింత దుర్భిక్షం... ఏమిటీ దుర్లభం..
-వీరితోనేనా జర్నలిజం బ్రతికి బట్టకట్టేది..
-ఇకనైనా మారండి రా అయ్యా..
-మీ సిగ్గుమాలిన నీతి మాటలు మానండి..
-మానవత్వం ఉన్న మనుషులుగా ఉండండి..
-ఇక మీ దిగజరుడుతనం తగ్గించుకోండి...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

నాలుగో స్తంభం ప్రమాదంలోకి నెట్ట బ డుతోందా. . . నెట్ట వేయ బ డిందా...లేక నెట్టి వేయడానికే సిద్ధంగా ఉన్నారా అంటే అవుననే చెప్పాల్సిన పరిస్థితి దాపురించింది .సమాజానికి అవసరమైన వ్యవ స్థలు ప్రజాస్వామ్య పరిరక్షణ దిశ గా అడుగులు వేస్తున్నాయా లేక ప్రజాస్వామ్యాన్ని భక్షించడానికే ప్రాధాన్యత ఇస్తున్నాయా అంటే నిజమే నన్న సందేహాలు వ్యక్తమ వుతున్నాయి.అసలు ఒక వ్యవస్థ ఇంకో వ్యవస్థను కూల్చి వేస్తోందా అంటే అవుననే సమాధానం వస్తోంది. అందుకేమో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పిదప రాజకీయ ,అధికార ,పార్ల మెంటరి విధానాలతో విసిగి వేసా రి పోయిన ప్రజలు ఒకనాటి ఆంగ్లే యులు పాలనను గుర్తుతెచ్చుకొం టారని ఆనాడే చక్రవర్తి రాజగోపా లచారి చెప్పింది నిజమేనని అనిపిస్తుంది.

అలాంటి పరిస్థితి ప్రస్తు త సమాజంలో వినిపిస్తోంది. అందుకు గల కారణాలు లేకపో లేదు. ప్రజలను ఉద్ధరించడానికే చట్టాలు ఉన్నాయని చెప్పుకోవడా నికే తప్ప ఆచరణలో చిత్తశుద్ధి లేకపో యింది. చట్టాలు అమలుకు కీలకమైన ఆదేశాలు ఇవ్వాల్సిన వ్యవస్థ చేష్టలుడిగి ఉండి పోక తప్పడం లేదు.ప్రజా శ్రేయస్సు కోసం ప్రజాప్రతినిధులను ఎన్ను కొంటే ఈ ప్రజాప్రతినిధులు తమ కడుపు నింపు కోవాడానికే పరిమి తము అవుతూ సమాజానికి మూల మైన వ్యవస్థ లలో ఒక న్యాయవ్య వస్థను కొంత మినహాయింపు ఇస్తే మిగిలిన అన్ని వ్యవస్థలను తమ అరిపాదాల కింద పెట్టుకున్నారా అన్న విధానానికి ప్రజలు ఆలో చించే స్థాయికి తీసుక వచ్చారు.

మిగతా 2లో

## కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఎంపీ పుట్టా మహేష్

### ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన భారత ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

ప్రజాభూమిప్రతినిధి, ఏలూరు



కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పరిధిలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి మరియు గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా నిధులు రాబట్టేందుకు శక్తి వంచన లేకుండా తనవంతుగా కృషి చేస్తానని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మిగతా 2లో

## టీడీపీ ఆవిర్భావంతోనే తెలుగు జాతికి గుర్తింపు, గౌరవం



-ఇసుక, మద్యంలో ఎవరూ తలదూర్చొద్దు... ఎవరు తప్పచేసినా పార్టీకి చెడ్డపేరు
-ఎమ్మార్పీ రేట్లకు మించి మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు
-మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సభ్యత్వ నమోదును ప్రారంభించిన చంద్రబాబు
-తొలి సభ్యత్వం తీసుకున్న టిడిపి అధినేత
-టీడీపీ పొలిటికల్ యూనివర్సిటీ... ఏ ముఖ్య నాయకుడిని చూసినా మూలాలు టీడీపీలోనే
-టీడీపీ పనైపోయిందన్న వారి పనే అయిపోయింది
-మొన్న జరిగింది ఎన్నికలు కాదు...రాక్షసుడితో యుద్ధం
-ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతాం...కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తాం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే తెలుగుజాతికి గుర్తింపు వచ్చింది. టీడీపీ రాకకు ముందు, వచ్చిన తర్వాత తెలుగుజాతిని గురించి చెప్పుకోవాల్సి ఉంటుంది. ఎన్టీఆర్ సీఎం అయ్యాక తెలుగుజాతికి ప్రపంచవ్యాప్త కీర్తిని సాధించిపెట్టారు. సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్టీ వారసులుగా మనందరం ముందుకెళ్లడం గర్వించదగ్గ విషయం' అని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రారంభించారు.

మిగతా 2లో



## పదం పదం.. జానా బెత్తెడు పదం.. అదే జానపదం

-మా ఇంటికొస్తే కిమ్మని కమ్మని పదం...
-జానాబెత్తెడు జరిగినా జాప్యం రాదు జాన పదానికి...
-నాపదం...నీ పాదం అదే జాన పదం...
-పండితుడు నేర్పేదే పాత జానపదం
-ఎన్ని పాడు పనులు చేసినా పొరపాటురాదు ..
-మనం మనం అదే కమ్మని జాన పదం..
-ఏది చేసినా ఏమిచేసిన అదే జనం...అదే జాన పదం
-అక్కడికి వస్తే హవ్వా అంటుంది ...
-ఇక్కడే ఉంటే కుయ్యా అంటుంది..
-అందుకే అందరూ జాన పదులవ్వాలటా..
-అందుకే ఆయన జానపదుడే అయ్యాడట..
-నాపదం నీ పాదం తాకితే నాకేమిటీ
-నీ పాదం నా పద మైతే నాకేమిస్తావ్..
-ఆహా ఆపదం జాన పదం విందమా...
-ఏమిటీ జాన పదం...జానా బెత్తెడు పదం...

పూర్తి వివరాలు వచ్చే సంచికలో...

## నా బిడ్డలకు అన్యాయం చేస్తున్నారు





-ఎందుకు చిన్నాన్న ఇలా.. నా బిడ్డలు నిన్ను తాతా అనలేదా..
-వారికి అన్యాయం చేస్తారా
-కంటతడి పెట్టిన షర్మిల

2లో

## పెట్టుబడులతో రండి

2లో



శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ భేటీ

టెక్నాలజీ రంగంలో అవకాశాలు పెరిగాయి..ఏపీలో శరవేగంగా అభివృద్ధికి అడుగులు

ప్రజాభూమి

## కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఎంపీ పుట్టా మహేష్

మొదటిపేజీ తరువాయి

తనను సభ్యుడిగా నియమించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ చైర్మన్ సిఆర్ పాటిల్, సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఇంధనం మరియు సహజవాయువు స్టాండింగ్ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తుండగా, తాజాగా కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఎంపీ మహేష్ కుమార్ ను నియమించడం పట్ల ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏది అక్రమం.. ఏది సక్రమం..

మొదటిపేజీ తరువాయి

నిర్మిస్తున్న నిర్మాణాలు ఏది సక్రమం ఏది అక్రమం అనేది తెలియకుండా సచివాలయ సిబ్బంది మొదలు అనుమతుల ఇచ్చే అధికారుల వరకు సంచులు నింపుకుంటూ సంతకాలు చేస్తూ చేష్టలుడిగి న పనులు చేస్తుంటే ఇక సచివాలయ సిబ్బంది సిటిప్లానర్ లను ఏమి చేస్తారో చూడతరమా అని పురపాలక ప్రజలు చర్చించుకుంటున్నారు. మచ్చుకకు కొన్ని చూస్తే భవానిపురం ఐరన్ యార్డ్ 43 డివిజన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న ఆడిగేనాదుడు లేక పోయారు. అక్కడి కార్పొరేటర్ అండదండలతో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఇక అడ్డుకట్ట వేసేందుకు ముందుకురాకపోవడం విశేషం. రాష్ట్రంలో ఉన్న పురపాలక శాఖ లో ఉన్న అధికారులలో అత్యంత అవినీతి పరుల ఖాతాలో నమోదు చేసుకున్న రిటైర్డ్ టీపీఓ గంధం ప్రసాద్ పర్యవేక్షణ సిటీ ప్లానర్ సూపర్ విజన్ లో 43 వడివిజన్ లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు బోలెడు జరిగాయి.ఇంటి నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. అక్కడ చూస్తే కింద వ్యాపార సంస్థ పైన గృహ సముదాయం. అక్కడే ఇంకొక షెడ్ నిర్మాణం. వీటికి చలానాలు కట్టింది ఎంత పురపాలక శాఖకు ఆదాయం చేకూర్చింది ఎంత అంటే నాటి గంధం ప్రసాద్ అందరికి గంధం నామాలు పూసి తన జేబులు నింపుకొని అందుకు అండగా ఉన్న స్థానిక కార్పొరేటర్ లకు వాటాలు పంచుకుని పండగ చేసుకుంటుంటే పట్టణ ప్రణాళిక శాఖ పరుగులు పెట్టాలంటే ఎక్కడికి పరుగులు పెట్టాలో పురపాలక శాఖ కమిషనర్ చెప్పాలి మరి.ఇక సిటీ ప్లానర్ సంగతి చెప్పిన అలివికానిది.గతంలో ఉన్న టిపిఓ ఒక ఇంటి నిర్మాణ విషయంలో పోలీసుకాలనిలో పత్రికా కథనం వస్తే కూల్చివేస్తే సిటీప్లానర్ చర్యలు చేపట్టి స్థానిక సిబ్బంది పై సస్పెన్స్ సరెండర్ చేసి మళ్లి అదే బిల్డింగ్ పూర్తి చేయించిన ఘనత ఈయనకే దక్కుతుంది. ఇక ఏసీపీ డీసీపీ లు ఉన్నా దోచుకుని దాచుకోవడమే సరిపోతుంటే ఇక అక్రమ నిర్మాణాలు ఆగేది ఎలా అన్నది డాలర్ల ప్రశ్న.ఈ నేపథ్యంలో ధ్యాన చంద్ర గారు ఏమి ధ్యాస పెడతారో వేచిచూడాలి.

# పెట్టుబడులతో రండి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని, టెక్నాలజీ రంగంలో నవీన పోకడలతో ముందుకు వెళ్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. ఏఐతో ఫ్యూచర్‌లో ఎన్నో అవకాశాలున్నాయని, విప్లవం సృష్టిద్దాం.. పెట్టుబడులతో తరలిరావాలని ఎన్ఆర్ఐలకు పిలుపునిచ్చారు. వై2కే బూమ్ నేపథ్యంలో హైదరాబాద్, బెంగుళూరు నగరాల్లో ఐటీ శరవేగంగా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం ట్రెండింగ్‌లోని ఏఐ అవకాశాలను అందిపుచ్చుకుని ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి సాధించబోతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో శనివారం భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూలతలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను వివరించారు. భారత్ లో రాబోయే పాతికేళ్లలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకోబోతున్నాయని, పరిపాలనలో ఏఐ వినియోగంతో ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలను అందించటానికి తాము కృషిచేస్తున్నట్లు తెలిపారు.నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నేతృత్వంలో యువ నాయకత్వం చురుగ్గా పనిచేస్తోందని, మంత్రివర్గంలో 17 మంది కొత్తవారే ఉన్నారని మంత్రి లోకేష్ తెలిపారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో మ్యాన్యుఫ్యాక్చరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ, బయో ఎనర్జీ, ఆక్వా, పెట్రో కెమికల్ రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధితో పేదరిక నిర్మూలనకు విజనరీ సీఎం చంద్రబాబు సరికొత్త పీ –ఫోర్ విధానానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఏపీ సమగ్రాభివృద్ధికి ప్రతి వంద రోజులకు లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామని చెప్పారు.పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యతతో కూడిన మానవ వనరులను అందించడానికి, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విద్యారంగంలో కూడా సంస్కరణలకు శ్రీకారం చుట్టామని మంత్రి లోకేష్ చెప్పారు. నవీన ఆవిష్కరణల కోసం విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు ప్రాధాన్యత నిస్తూ రీసెర్చి సెంట్రిక్‌గా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ కు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా కేజీ టు పీజీ పాఠ్యాంశాల్లో మార్పులు చేయనున్నట్లు పేర్కొన్నారు. పారిశ్రామివేత్త ప్రవీణ్ అక్కిరాజు నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నగరానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు అక్కడి తెలుగు ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ఘన స్వాగతం పలికారు. భారత దేశ ఐటీ రంగంలో హైదరాబాద్ హైటెక్ సిటీ పేరు చెప్పగానే చంద్రబాబు గుర్తుకు వస్తారు. 2000 సంవత్సరంలోనే విజన్ 2020 పేరుతో ఐటీ రంగం సాధించబోయే అభివృద్ధిని అంచనా వేసిన విజనరీ లీడర్ చంద్రబాబు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న ఐటీ శాఖా మంత్రి లోకేష్ 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో మంత్రి లోకేష్ కి స్వాగతం పలికేందుకు టీడీపీ ఎన్నారై నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఏపీలో ఎన్డీఏ కూటమి 'అఖండ' విజయం సాధించిన తర్వాత తొలిసారిగా లోకేష్ అమెరికాలో పర్యటిస్తున్నారు. అక్టోబర్ 25 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు లోకేష్ అమెరికాలో పర్యటించనున్నారు. ఈనెల 29న లాస్ వేగాస్ నగరంలో జరగనున్న ఐటీ సర్వీస్ సినర్జీ' 9వ సదస్సుకు హాజరు కానున్నారు. 31న అట్లాంటాలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు.

# టీడీపీ ఆవిర్భావంతోనే తెలుగుజాతికి గుర్తింపు, గౌరవం

మొదటిపేజీ తరువాయి

పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చేతల మీదుగా సభ్యత్వ కార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం వైసీపీ నేతల దాడిలో ప్రాణాలు కోల్పోయిన, దాడులకు గురైన, ప్రమాదాల్లో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలతో జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. టీడీపీ సభ్యత్వంతో సమాజంలో గుర్తింపు... గౌరవం'ఈ రోజు పవిత్రమైన దినం. పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించాం. పార్టీ పెట్టిన తొలినాళ్లలో రూపాయితో సభ్యత్వం ప్రారంభించాం. టీడీపీలో సభ్యునిగా చేరడంతో సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుంది. టీడీపీ సభ్యత్వం కార్డు పెట్టుకోవడమే ప్రతి ఒక్కరూ ఒక హోదాగా భావిస్తారు. కార్యకర్తల మనోభావాలను గౌరవించాం. గ్రామ కమిటీ నుండి రాష్ట్ర కమిటీ వరకు కార్యకర్తల భాగస్వామ్యం, అభీష్టం మేరకు కమిటీలు వేశాం. టీడీపీ రాకముందు కొన్ని కుటుంబాలకే పరిమితమైన అధికారాన్ని సామాన్యులకు చేరువ చేశాం. చదువుకున్న యువతకు ఎంపీ, ఎమ్మెల్యేలుగా అవకాశం ఇచ్చాం. బలహీన వర్గాలను ప్రోత్సహించాం. టీడీపీ రాజకీయ విశ్వవిద్యాలయం. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక మంది నాయకులను తయారు చేశాం. రెండు రాష్ట్రాల్లో ఏ ముఖ్య నాయకుడిని చూసినా వారి మూలాలు టీడీపీతోనే ప్రారంభమయ్యాయి. రాజకీయ కార్యకర్తలకు ప్రత్యేకంగా తరగతులకు ఇచ్చిన ఏకైక పార్టీ మనది. కార్యకర్తలను నాయకులుగా చేయడానికి అనునిత్యం పని చేశాం. ఎంతోమంది ప్రమాదాలు, రాజకీయ కక్షల్లో ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారి కుటుంబాలు అనాథగా ఉండకూడదని వారి కోసం ప్రత్యేకంగా స్కూల్ నడిపిన ఏకైక పార్టీ టీడీపీ. వందల మందిని చదివించి వారి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చాం. దేశంలోనే మొదటి సారి బీమా విధానాన్ని తీసుకొచ్చాం. రూ.100లతో సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల బీమా అందించబోతున్నాం. సహజ మరణం జరిగిన వారికి మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు అందిస్తాం. కొందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లైఫ్ టైం సభ్యత్వం తీసుకుంటున్నారు. కార్యకర్తల కోసం రూ.120 కోట్లు ఖర్చు చేశాం. 5,113 మంది రూ.102 కోట్లను బీమా సొమ్ము కింద అందించాం. సహజ మరణం పొందిన వారికి రూ.18 కోట్లు ఖర్చు చేశాం. పేద పిల్లల చదువులకు రూ.2.5 కోట్లు, 180 మందికి విదేశాల్లో చదివే వారికి ఆర్థిక సాయం చేశాం. ఎన్టీఆర్ ట్రస్ట్, ఇతర స్కూళ్లలో 4,732 మందిని చదివించే బాధ్యత తీసుకున్నాం. అన్ని పార్టీల కంటే మనపార్టీ భిన్నమైంది. అధికారం కోసం నాడు ఎన్టీఆర్ పార్టీ పెట్టలేదు. ఓటర్లకు దగ్గరగా ఉండాలన్న ఉద్దేశంతో కొత్త వ్యవస్థలైన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలను తీసుకొచ్చాం. పార్లమెంట్ లో కూడా ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాం. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ ల ద్వారా ప్రధానులు నిర్ణయించాం.' అని అన్నారు. మొన్న జరిగింది ఎన్నికలు కాదు...రాక్షసుడితో యుద్ధం'నాలుగు దశాబ్దాల ప్రస్తానంలో అనేక సమస్యలు, సవాళ్లు, ఇబ్బందులను సమర్థవంతంగా ఎదుర్కొ న్నాం. చాలామంది టీడీపీ పనైపోయిందన్నారు... కానీ ఆ మాట అన్నవారి పనైపోయింది. టీడీపీని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. మొ న్నటి ఎన్నికల్లో మన శక్తి ఏంటో చూపిం చాం. సామాజిక సమీకరణాలతో ముందు కెళ్లి అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చాం. టీడీపీ, జనసే, బీజేపీ కలిసి పోటీ చేసి ఘన విజయం సాధించాయి. పార్టీ ఇచ్చిన పిలుపు అందుకుని ప్రతి కార్యకర్త ఎన్డీయే విజయానికి కృషి చేశారు. మొన్న జరిగింది ఎన్నికలు కాదు...రాక్షసుడితో యుద్ధం. ప్రజా స్వామ్యంలో ఇలాంటి వ్యక్తు లు వస్తార ని ఊహించలేదు. మనస్ఫూర్తిగా చెప్తున్నా... మొన్నటి ఎన్నికల్లో గెలుపు కార్యకర్తల విజయమే. వేధింపులు, కేసులు, అరెస్టులు, దాడులతో ఇబ్బందులు పెట్టారు. ఏ నాయకు డూ వెనక్కి తగ్గలేదు...ఎవరూ జెండా వదల్లేదు. చాలా మంది ప్రాణాలు, ఆస్తులు కోల్పోయారు. మనపై రెండు ప్రధాన బాధ్యతలు ఉన్నాయి. రాజకీయంగా త్యా గాల చేసిన వారిని కాపాడుకోవాలి. నమ్మిన ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. నేను ఇప్పుడు 1995నాటి సీఎంని... 2014 సీఎంను కాదు. 1995లో సిఎం అయ్యాక పార్టీ, ప్రభుత్వాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపించాం. కార్యకర్తలు, నాయకుల్లో నాడు మనోధైర్యం నింపాం. అధికారులు కూడా పని చేయకపోతే చర్యలు తీసుకున్నాం. ఎవరైనా రాజకీయ ముసుగులో తప్పులు చేస్తే వదిలిపెట్టను. వ్యక్తిగత అంశాలను పార్టీ కక్షలుగా తీర్చుకుంటామంటే సమస్యలు వస్తాయి. ప్రజల పట్ల మనకున్న విశ్వసనీయతను పోగొట్టుకోవడం రెండు నిమిషాలు. కొందరు సమాచారాన్ని ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని చెప్తున్నారు. నాలుగోసారి సీఎం అయిన నేను ఇంతటి అస్తవ్యస్త పరిస్థితులు గతంలో ఎప్పుడూ చూడలేదు. విధ్వంసం నుండి గాడిలో పెట్టాలంటే సమయం పడుతోంది. గత పాలకుల విచ్చలవిడి తప్పులతో ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్నాం. నాసిరకం, సొంత బ్రాండ్లతో మద్యం సరఫరా చేసి గత పాలకులు ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారు. అందుకే నూతన మద్యం పాలసీ తెచ్చాం. ఇసుక అందుబాటులో లేకుండా చేశారు. మనం వచ్చాక ఉచిత ఇసుక పాలసీని తెచ్చాం. సీనరేజ్, లోడింగ్ ఛార్జీలు రద్దు చేశాం. వైసీపీ నేతలు రూ.30లకే ఇసుక తోడుతామని టెండర్లు వేశారు. ఇసుక పాలసీపై తప్పుడు సంకేతాలు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. ఇసుక విషయంలో ఎవరు దందా చేసినా తిరుగుబాటు చేయండి. ఇందులో మనవాళ్ళు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. మద్యం ఎమ్మార్పీ రేట్లకంటే ఎవరు ఎక్కువ అమ్మినా చర్యలు తీసుకుంటాం. కొందరు ముసుగులో నేరం చేసి దాన్ని మనపై నెట్టే ప్రయత్నం చేస్తారు...అప్రమత్తంగా ఉండాలి.' అని అన్నారు. సమపాళ్లలో అభివృద్ధి-సంక్షే మం' జాబ్ ఫస్ట్ విధానం కోసం ఆరు కొత్త పాలసీలు తీసుకొచ్చాం. అధికారంలోకి రాగానే రూ.4 వేలు పెన్షన్ అమలు చేశాం. ఆదాయం తక్కువ ఉన్నప్పటికీ పేదలపై ప్రేమతో అత్యధిక పింఛన్లు అందిస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు, కిడ్నీ బాధితు లకు రూ.10 వేలు, శాశ్వత వ్యాధితో బాధపడేవారికి రూ.15 వేలు అందిస్తున్నాం. దీపావళి నుండి యేడాదికి 3 గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభిస్తున్నాం. చెత్తపన్ను రద్దు, స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు, 217 జీవో రద్దు చేశాం. గౌడలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేశాం. అర్చకులకు జీతాలు రూ.10 వేల నుండి రూ.15 వేలకు పెంపు, దేవాలయాల్లో బ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణులకు ఆలయ కమిటీల్లో స్థానం కల్పించాం. దీపదూపనైవేద్యాలకు రూ.10 వేలు అందిస్తున్నాం. చేనేతపై జీఎస్టీ ఎత్తేశాం. అధికారంలోకి రాగానే రైతుల ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లు చెల్లించాం. రూ.4,500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం. డిసెంబర్ నెల నుండి పూర్తి స్థాయిలో రాజధాని పనులు ప్రారంభమవుతాయి. రెండేళ్లలో పోలవరం పేజ్ 1 పూర్తి చేస్తాం. ఓర్వకల్లు, కొప్పర్తిలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం. రైల్వే జోన్ ఏర్పాటుకు సమస్యలు పరిష్కరించి భూమి కేటాయించాం. అమరావతికి కొత్త రైల్వేలైన్ కు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గ్రామాల్లో 3సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటిస్థలం ఇవ్వబోతున్నాం. ప్రజల కోసం మనం కష్టపడుతున్నాం. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్ళలో ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి చేస్తే ఆదాయం వస్తుంది.. ఆదాయాన్ని సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేస్తాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తోంది. జనవరిలోపు రోడ్లపై గుంతల పూడ్చాలని టార్గెట్ ఇచ్చాం. విజయవాడ వరద బాధితులకు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రూ.25 వేలు సాయం అందించాం. 10 రోజుల పాటు విజయవాడ కలెక్టరేట్ లో ఉండి పరిస్థితిని చక్కదిద్దాం. 4.16 లక్షల మంది బాధితులకు ఆర్థిక సాయం అందించాం. కార్యకర్తలు, నేతలపై పెట్టిన తప్పుడు కేసులను కూడా చట్టపరంగా పరిష్కరిస్తాం. నా చుట్టూ కాకుండా నేతలు ప్రజలు, కార్యకర్తల చుట్టూ తిరగాలి. పని చేసే వారికే పార్టీలో గుర్తింపు ఉంటుంది' అని పార్టీ అదినేత చంద్రబాబు నాయుడు అన్నారు.

# నాలుగో స్తంభం నీతి తప్పిపోయిందా..

మొదటిపేజీ తరువాయి

దీనికి కారణం సమాజంలో ఏ స్తంబానికి హానీ జరిగిన అండగా ఉండి ప్రజా చైతన్యం తీసుక రాగలిగిన నాలుగో స్తంభం నడివీదిలో అంగడి సరుకుగా మారింది. ఇందులో వాస్తవం లేక పోలేదు.కులం, మతం వారిగా విడిపోయి తమ ఆర్థిక ప్రయోనాల కోసం అర్రులు చాచుతూ అడగకుండానే రాజకీయ పార్టీలకు ఊడిగం చేస్తున్నాయి. మితి మీరిన ధనదాహం.దానికి తోడు ఈప్రజల్ని శాసించగల సత్తా తమకే ఉండాలన్న కులజాడ్యపు అహంకార ఫీంకారా బలుపు. అలా కాక పోతే మీడియా పాత్ర ఏమిటీ,మీడియాను సమ సమాజం సక్రమంగా నడవడానికే నాలుగో స్తంభం ఉండేది. తప్పు చేస్తే మీడియా ప్రజాక్షేత్రంలో ఎండగడితే మనుగడ కష్టమవుతుందన్న భయం ఉండేది.ఇప్పుడు అదే మీడియా తన విలువలను దిగజార్చు కుంటుంటే మిగిలిన వ్యవస్థలు హాయిగా నవ్వుకుంటూ నట్టనడి వీధిలో నాకెవ్వరు అడ్డులేరన్న ధోరణి కి వచ్చేసాయి.కొంతమంది స్వార్థ పరుల తమ స్వార్ధ ప్రయోజనాలకోసం నాలుగో స్తంభాన్ని నాయకుల పాదాల కింద ఉంచి పరువు ప్రతిష్ట అంటూ పులిహోర కబుర్లు చెబుతూ అక్షర జ్ఞానం లేని ఆవివేకులను అడ్డా గా చేసుకుని ఆగడాలు చేస్తుంటే అందరి మెప్పులు పొందే అక్షర వ్యవస్థ అన్యాయానికి గురువుతుంది.

జర్నలిజం ను యర్నలిజంగా బ్రోకరిజం గా మారడానికి ఇలాంటి నేతలు కారణముకాదా అన్న అనుమానాలు ఎందుకు వ్యక్తం చేయకూడదో చెప్పాలనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.అది అందరిది అంటే కాదు కొందరిదే అన్న పెదదొరిణి కి పెద్ద లని చెప్పుకునే వారు ఎందుకు దిగజారి పోయారో అర్థం కానీ పరిస్థితి.

అందరి పెద్దరికాలు ప్రాధాన్యత పై పెద్ద పెద్ద ఉపన్యాసాలు చేసే ఉత్తమొత్తమ నాయకులు ఇలా ఉత్తుత్తిమాటలు చెబుతూ ఉపయోగం లేని విదంగా ప్రవర్తిస్తుంటే పరువు పోతుందే తప్ప ఇంకేమి లేదన్నది జగమెరిగిన సత్యం.ఇప్పటికయినా బాధ్యత గల వృత్తిలో ఉండి తమ ప్రవృత్తిని అంటించి పతనావస్థకు దిగజారి పోతున్న పవిత్ర జర్నలిజం ను మరింత భ్రష్టుపటించడం మానుకోవాలని పలువురు ప్రముఖులు హితవు పలకుతున్నారు.ఇకనైనా మారి సమాజంలో ఉన్న లోపాలు సరిచేయక పోయినా పర్వాలేదు కానీ చతికిల బడ్డ జర్నలిజాన్ని జనానికి అందించాలనే ఆలోచన చేయాలని యర్నలిజం లేని జర్నలిజం కోరుకుంటుంది.మారితే మంచిది మరకపోతే మూల్యం చెల్లించక తప్పదని కాలమే అన్నిటికీ సమాధానం చెబుతుందని జర్నలిస్టులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నా బిడ్డలకు అన్యాయం చేస్తున్నారు



**జగన్ కోసం ఎంతో చేశానని కానీ జగన్ తన చెల్లి కోసం ఏమీ చేయలేదని పైగా ఆస్తుల విషయంలో మోసం చేస్తున్నారని ఆయన సోదరి షర్మిల కన్నీరు పెట్టుకున్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో షర్మిల తనకు జగన్ చేసిన అన్యాయం గురించి చెబుతూ కన్నీటి పర్యంతమయ్యారు. తాను జగన్ జైల్లో ఉన్నప్పుడు పార్టీ కోసం పని చేశానన్నారు. పాదయాత్రలు చేశామని ఏ పని చెబితే ఆ పని చేశానన్నారు. మరి జగన్ తన కోసం ఏం చేశాో చెప్పాలని అడిగారు. ఏమీ చేయకపోగా ఇప్పుడు ఆస్తుల విషయంలో, తన బిడ్డలకు అన్యాయం చేయాలని అనుకుంటున్నారని ఆవేనద వ్యక్తం చేశారు.**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మధ్య ఆస్తి వివాదం కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం ఈ విషయమై వైఎస్ షర్మిల లేఖ రాసిన సంగతి తెలిసిందే. దీనికి వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని విలేకర్ల సమావేశం నిర్వహించి కౌంటర్ ఇచ్చారు. అయితే వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలకు షర్మిల బదులిచ్చారు. శనివారం విజయవాడ లోకి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో షర్మిల విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డిపై షర్మిల విమర్శలు చేశారు. వైవీ సుబ్బారెడ్డి.. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తని మ ండిప డ్డారు. అలాంటాయన ఇంకెలా మాట్లాడతారని అన్నారు. అయితే అన్నీ తెలిసి కూడా సుబ్బారెడ్డి చిన్నాన్న ఇలా మాట్లాడటం బాధేస్తోందని షర్మిల కన్నీరు పెట్టుకున్నారు. "జగన్ మోహన్ రెడ్డి గారు చాలా సులభంగా ఈ విషయాన్ని ఘర్ ఘర్ కీ కహానీ అంటున్నారు. కన్న తల్లిని కోర్టుకు ఈడ్చటం అన్ని ఇళ్లల్లోనూ జరిగే విషయమా..? కన్నతల్లి మీద కేసు పెట్టిన దౌర్భాగ్యుడు ఎవరైనా ఉన్నారా? మీకు మానవత్వం, ఎమోషన్, సెంటిమెంట్లు లేవా.. సజ్జల, పేర్నిలాంటోళ్లు మాట్లాడితే నేను పెద్దగా పట్టించుకోను. కానీ సుబ్బారెడ్డి చిన్నాన్న మాట్లాడితే నాకు తెలియకుండానే కన్నీళ్లు వచ్చాయి. ఎందుకు చిన్నాన్నా. నా బిడ్డలు మీ ముందు పెరగలేదా.. మిమ్మల్ని తాతా అనలేదా.. ఎందు కు నా బిడ్డలకు అన్యాయం చేస్తున్నారు. ఏది నిజమో మీకు తెలియదా? ఆత్మ పరిశీలన చేసుకోండి. దేవుడున్నాడు. చూస్తున్నాడు" అంటూ వైఎస్ షర్మిల ఎమోషనల్ అయ్యారు. కన్నీళ్లు పెట్టుకున్నారు. మరోవైపు తాను చెప్తున్నది నిజమని ప్రమాణం చేస్తానన్న వైఎస్ షర్మిల.. సుబ్బారెడ్డి చెబుతున్నది నిజమని ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. నలుగురు మనవళ్లకు సమాన వాటా ఇవ్వాలని వైఎస్ఆర్ చెప్పారన్న షర్మిల.. తన బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్తున్నానని అన్నారు. వైఎస్ఆర్ అలా చెప్పలేదని.. ఇది నిజం కాదని వైవీ సుబ్బారెడ్డి, జగన్ వారి బిడ్డలపై ప్రమాణం చేసి చెప్పగలరా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ అనుమతి ఇస్తేనే కంపెనీలకు భారతి, జగతి అనే పేర్లు పెట్టారన్న షర్మిల.. పేర్లలో ఏముందిలే అన్న ముచ్చటపడ్డాడని తాను కూడా అందుకు అభ్యంతరం చెప్పలేదన్నారు. కానీ పేర్లు పెట్టుకున్నంత మాత్రాన ఆస్తులు వారివి అవుతాయా అంటూ ప్రశ్నించారు.ఇక ఆస్తులు మొత్తం జగన్‌వేనని.. అందుకే ఆయన జైలుకు వెళ్లారని సుబ్బారెడ్డి చెప్తున్నారన్న షర్మిల.. భారతి పేరు మీద ఆస్తులు ఉంటే ఆమె ఎందుకు జైలుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ఏ అన్న అయినా.. గిఫ్ట్ అంటే బంగారమో, చీరనో ఇస్తారని.. ఆస్తుల్లో 40 శాతం వాటా ఇస్తారా అని ప్రశ్నించారు. జగన్ ఇవ్వాలని అనుకున్నది గిఫ్ట్ కాదనీ.. తన హక్కు కావునే ఇస్తామన్నారు. ఇక గిఫ్ట్ కింద ఇచ్చిన దానికి ఎవరైనా ఎంవోయూ చేసుకుంటారా అని ప్రశ్నించారు. మరోవైపు వైఎస్ జగన్ అంటే తనకు ప్రాణమన్న షర్మిల.. అన్న కోసమే పాదయాత్ర చేశానని.. సూర్యుడి దగ్గరకు వెళ్లమన్నా వెళ్లేదానినని చెప్పారు. "వైఎస్ జగన్ కోసం 3200 కిలోమీటర్లు పాదయాత్ర చేశా. జగనన్న పాదయాత్రకు వెళ్లు అనగానే వెళ్లిపోయా. పాదయాత్రకే కాదు.. సూర్యుడు దగ్గరకు వెళ్లమన్నా.. ప్రాణాలు పోతాయని తెలిసినా కూడా వెళ్లిపోయేదాన్ని. జగనన్న అంటే నాకు అంత ప్రాణం. నేనేం తప్పు చేశాను? వైసీపీ నేతలు ఒక్క కారణం చెప్పండి. జగన్ గారి కోసం ఉప ఎన్నికల కోసం తిరిగా. సమైక్యాంధ్ర కోసం తిరిగాను. ఎక్కడ అవసరం వస్తే అక్కడ తిరిగాను. తెలంగాణలో ఓదార్పుయాత్ర కోసం తిరిగాను. రెండు ఎన్నికలలో ప్రచారం చేశా. బై బై బాబు క్యాంపెయిన్ చేశాను. మరి జగన్ కోసం నేను ఇంత చేస్తే.. జగన్ నా కోసం ఒక్కటైనా చేశారా.. జగన్ మోహన్ రెడ్డి నాకు జన్మలో ఏమైనా చేశారా.. జగన్ నాకు, నా బిడ్డలకు అన్యాయం చేస్తున్నారు. ఇది అమ్మకు, నాన్నకు అందరికీ తెలుసు" అని షర్మిల చెప్పుకొచ్చారు.

# నెల రోజుల్లో లక్ష మందితో పార్టీ సభ్యత్వ నమోదు లక్ష్యం

## సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాభూమి, అనంతపురము



నెల రోజుల్లో లక్ష మందితో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 35వ డివిజన్ లోని మంగళ వారి కాలనీలో ఇంచార్జ్ రాజారావు, 29వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సరుపుటి రమణ ఆధ్వర్యంలో సాయి నగర్ లలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిశీలకుడు లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ, రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా అనంతపురం నగరాన్ని తీసుకున్నారని, 10 రోజుల క్రితమే ఇక్కడ సభ్యత్వం నమోదు ప్రారంభమైందన్నారు. ఇప్పటికే 10వేల మంది సభ్యత్వం తీసుకున్నారన్నారు. నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. గతంలో 100 రూపాయలు చెల్లిస్తే రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా ఉండేదని, ఇప్పుడు 5 లక్షల రూపాయలు వరకు పెంచారన్నారు. అంతేకాకుండా కుటుంబ పెద్ద నిస్సాహాయ స్థితిలో ఉన్నప్పుడు వారి పిల్లలు, చదువులు అలాగే ఉద్యోగాల కల్పన కూడా పార్టీ బాధ్యత తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఉండే కార్యకర్తలు, నాయకులు మీ ప్రాంతాల్లో సభ్యత్వ నమోదులో వేగం పెంచండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, గాజుల ఆదెన్న, రాయల్ మురళి, రాష్ట్ర నాయకుడు సుధాకర్ నాయుడు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, పార్టీ సీనియర్ నాయకుడు నారాయణస్వామి యాదవ్, మైనార్టీ నాయకుడు మున్వర్, తెలుగు యువత నాయకుడు నెట్టెం బాలకృష్ణ, నగర కార్యదర్శి సుధాకర్ నాయుడు, పార్టీ నాయకులు బళ్లారి గోపాల్, సరిపుటి శ్రీకాంత్, సిరిశాల రాంబాబు, కాకర్ల ఆదినారాయణ, టైలర్ సీనా, మణిరవి, కడియాల కొండన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మేయర్ స్వరూప జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం నగర మాజీ మేయర్ మదమంచి స్వరూప జన్మదిన వేడుకలు శనివారం స్థానిక అరవింద్ నగర్ లోని ఆమె స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, టీడీపీ అనంతపురం నియోజవర్గ పరిశీలకులు లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ స్వరూపతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరూప పార్టీలో ఉన్నత స్థాయికి వెళ్లి ప్రజలకు సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. తనకు జన్మదిన వేడుకలు ఇలా ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని స్వరూప అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్ లో పార్టీ నాకు ఏ బాధ్యత ఇచ్చినా.. శక్తి వంచన లేకుండా పని చేస్తానని స్వరూప స్పష్టం చేశారు.

# ఇస్కాన్ సేవకుల మృతి అత్యంత బాధాకరం

## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము



జిల్లా కేంద్రానికి సమీపంలోని శింగనమల నియోజకవర్గం నాయనపల్లి క్రాస్ వద్ద శనివారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర విచారణ వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఆరుగురు ఇస్కాన్ సేవకులు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. చిన్న వయసులోనే ఆధ్యాత్మిక సేవలోకి వెళ్లారని, కానీ ఇలా అర్ధాంతరంగా మృత్యువాత పడటం తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. మృతుల్లో నలుగురు అనంతపురం వాసులు ఉన్నారన్నారు. బాధ్యత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామన్న ఎంఎల్ఏ అన్నారు. మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే.. పోలీసులు, ఇతర అధికారులతో ఎంఎల్ఏ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతులంతా 25 నుంచి 35 ఏళ్ల లోపు వారే ఉన్నారని.. వారు చిన్న వయసులోనే ఆధ్యాత్మిక బాటలోకి వెళ్లారని, తాడిపత్రిలో ఇస్కాన్ నగర సంకీర్తనకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని.. ప్రభుత్వం తరఫున సాయం అందేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలియజేశారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

## పార్టీసభ్యత్వనమోదుకార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పట్టణంలోని జవహర్ నగర్ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మొదటిగా శాసనసభ్యులు వారు వారి పార్టీ సభ్యత్వాన్నిరెన్యువల్చేయించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని, వంద రూపాయలు చెల్లించి ప్రతి తెలుగుదేశం కార్యకర్త వారి కుటుంబ సభ్యులు సభ్యత్వ నమోదుకార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉందని కనుక ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేయించుకోవాలనిఅన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో దాదాపు 50 వేల పార్టీ సభ్యత్వం నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని దానికి ప్రతి ఒక్కరూ సహకరించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతుబజార్ లో దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందులలోని మార్కెట్ యార్డ్ లో ఉన్న రైతుబజార్ లో దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు చేసుకోవచ్చని రైతుబజార్ ఎస్టేట్ అధికారిణి బి. రుచిత తెలిపారు. శనివారం మార్కెట్ యార్డ్ లోని రైతుబజారులో ఆమె మాట్లాడుతూ రైతు బజారులో 22 స్టాల్స్, 13 దుకాణ గదులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. ఇక్కడ పండ్లు, కూరగాయలు, నిత్యావసర సరుకులు, పూలు, ఇతరత్రా విక్రయించుకోవచ్చునని ఆమె చెప్పారు. ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశించిన మేరకు నెలసరి బాడుగ చెల్లించాల్సి ఉంటుందని ఆమె వివరించారు. ఆసక్తి గల వారు 15 రోజుల్లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు మార్కెట్ యార్డ్ లోని రైతు బజారులో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సంప్రదించాలని ఎస్టేట్ అధికారిణి రుచిత కోరారు.

# మహిళా, శిశు సంక్షేమ శాఖలో 22 ఖాళీల భర్తీ- నవంబర్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

## - జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో 22 ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థులు నవంబర్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత అధికారి జి.ఉమాదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐసీపీఎస్ (డీసీపీయూ) యూనిట్‌లో ఒక అకౌంటెంట్, ఒక డేటా అనలిస్ట్‌బీ ఎస్ఏఏ యూనిట్‌లో ఒక మేనేజర్/కోఆర్డినేటర్, ఒక ఏఎన్ఎం (నర్స్), ఒక పార్ట్‌టైం డాక్టర్, ఒక చౌకీదార్ (వాచ్ ఉమెన్), నాలుగు ఆయా పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. చిల్డ్రన్ హోమ్స్‌లో ఒక స్టోర్‌కీపర్ కమ్ అకౌంటెంట్, ఒక ఎడ్యుకేటర్ (పార్ట్‌టైమ్), రెండు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజిక్ టీచర్ (పార్ట్‌టైమ్), రెండు పీటీ ఇన్‌స్ట్రక్టర్ కమ్ యోగా టీచర్ (పార్ట్‌టైమ్), ఒక కుక్ (అవుట్ సోర్సింగ్), రెండు హెల్పర్ (అవుట్ సోర్సింగ్), రెండు హౌస్ కీపర్, ఒక ఉమెన్ హెల్పర్ కమ్ నైట్ వాచ్‌ఉమెన్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు వివరించారు. స్థానిక అర్హులైన 18-42 ఏళ్ల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు అయిదేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుందన్నారు. %త్‌తీ.ఖజూ.ప్తశీజ.అఅ% వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని, గజిటెడ్ ఆఫీసర్ అటెస్టెడ్ ధ్రువపత్రాల నకళ్లను జతచేసి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, డోర్ నెం. 6-93, కార్మెల్ చర్చి ఎదురురోడ్, కానూరు, విజయవాడకు స్వయంగా సమర్పించాలని జి.ఉమాదేవి సూచించారు.

# అధికారుల సంయుక్త పరిశీలన తో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో సంయుక్త పరిశీలన చేస్తేనే ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం శాఖాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. శాఖధిపతుల సమన్వయంతో ప్రతిరోజు సంయుక్త పరిశీలన చేయడం వల్ల వ్యర్థాలు, సి అండ్ డి వేస్ట్, తొలగించుట, త్రాగునీటి పైప్లైన్ల మరమ్మతులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలు సత్వరమే పరిష్కరించవచ్చని అన్నారు. అలాగే ప్రతి సచివాలయం పరిధిలో కూడా పట్టణ ప్రణాళిక సానిటరీ మరియు ఎమినిటీస్ సెక్రటరీలు ప్రతిరోజు సంయుక్త పరిశీలన చేసి ప్రజల సమస్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తో కుటుంబానికి భరోసా...

## కార్యకర్తల సంక్షేమానికి కోట్లు ఖర్చు చేసిన ఘనత టీడీపిది.

## కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి "

ప్రజాభూమి,కాకినాడ రూరల్



కోట్లాది రూపాయిలు కార్యకర్తల సంక్షేమానికి వినియోగించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. శనివారం వలసపాకల లోని సంపత్ వినాయకుని ఆలయంలో కో ఆర్డినేటర్, టీడీపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లాంచనంగా తమ స్వగృహం వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి తమ సభ్యత్వాన్ని పునరుద్దరించుకున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. రమణయ్య పేట గైగోలుపాడు లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు ఆవశ్యకతను వివరించి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా "పిల్లి" దంపతులు మాట్లాడుతూ...కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయంగా ఇప్పటివరకు ప్రమాద బీమా కింద రూ. 102 కోట్లు, సహజ మరణం ఇతర సమస్యలకు రూ. 18 కోట్లు,పిల్లలు చదువు నిమిత్తం రూ. 2 కోట్ల 35 లక్షలు సాయం చేసారన్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తో కుటుంబానికి భరోసా కలుగుతుందని అందుకనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారని కొనియాడారు. ఎప్పటిలానే నూతన సభ్యత్వానికి, రెన్యూవల్ కి సభ్యత్వ రుసుము కేవలం రూ.100 మాత్రమేనన్నారు. నూతనంగా లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా 2లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయలకు పెంచుతున్నామన్నారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు ఇస్తున్నారన్నారు. సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబ సభ్యులకు విద్య,వైద్య,ఉపాధి కోసం సాయం అందిస్తుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ సభ్యత్వ నమోదు ను వినయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు,నారా లోకేష్ చిత్ర పటాలకి పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సమస్య మ్మాటైనా ఎమ్మెల్యే స్పందన అమోఘం మద్యం షాపునకు గండి యనమల దివ్య

ప్రజా భూమి తుని



సమస్యలు పుట్టగొడుగల్లాపుట్టుకొస్తుంటాయి. అయితే ఆ సమస్య తెలుసుకుని పరిష్కరించే వారెందరు ఉంటారూ. కాని మా దివ్యమ్మ మాత్రం మా సమస్యలను తన సమస్యే అన్న నిండు మనసున్న ప్రజానేత్రిగా తుని మండలం గండి కాలనీ మహిళలు కీర్తిస్తున్నారు. అసలు కథేంటటే .. మద్యం గుత్తేదారుడు వైన్ షాపు గండిలో పెట్టుకునేందుకు సన్నాహాలు చేసుకున్నాడు. అదేమీ కుదరదని స్థానిక మహిళలు భీష్మించారు. ఈ సమస్య ఎమ్మెల్యే యనమల దివ్య చెవికి చేరింది. తక్షణమే స్పందించారూ యనమల దివ్య. కోటనందూరు మండల పర్యటన తిరుగు ప్రయాణంలో ఎమ్మెల్యే కాన్వాయ్ ఆ రూట్లో వెళ్ళే మార్గంలో ఉన్న గండికి చేరుకుంది. ఎమ్మెల్యే ఆగమనంతో మహిళలు అందరూ ఆచోటకు చేరుకున్నారు. మీ సమస్య తెలిసే ఇక్కడికి వచ్చా...అధికారులకు ఆదేశాలిచ్చా..మీ అనుమతి లేకుండా మద్యం దుకాణం ఉండదు.. ఉండబోదని స్పష్టం చేయడంతో మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. మా మంచి ఎమ్మెల్యే మా దివ్యమ్మ...ఐదు నిమిషాల్లో పరిష్కరించారని తెగ సంబర పడ్డారు మహిళలు. ప్రజా ప్రతినిధంటే మా దివ్యమ్మ లా ఉండాలన్నారు గండికి చెందిన మహిళలు.

# తునిలో సభ్యత్వ నమోదుకు శుభారంభం యనమల దివ్య చేతుల మీదుగా సభ్యత్వాల అందజేత

ప్రజా భూమి తుని



తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం తుని నియోజకవర్గంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఒకే రోజు తుని రూరల్, తొండంగి,కోటనందూరు,తుని అర్బన్ లో సభ్యత్వ నమోదు ప్రక్రియకు తమ్ముళ్ళు శ్రీకారం చుట్టారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల తొలుత తేటగుంటలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నికి శుభారంభం చేసారు. సీనియర్ నేత గజ్జి అప్పలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి యువనేత యనమల రాజేష్ తో కలిసి విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య తొలిసభ్యత్వాన్ని చోడ్రాజు చిరంజీవి రాజుకు అందజేసారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి స్థానిక నాయకులు గజ్జి రాంబాబు,పప్పు నవీన్,కలగా శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు . తొండంగి మండలం వలసపాకలలో సర్పంచ్ బెక్కం రాధాకృష్ణ,కొల్లా సూరిబాబు,నామాల చంటి,ఎడ్ల రాజు బాబు,నామాల బుల్లి వెంకట్రాజు,అడ్డాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విచ్చేసిన ఎమ్మెల్యే యనమల కొత్త సభ్యత్వాలు అందజేశారు. అలాగే టౌన్ టీడీపీ అధ్యక్షుడు ఇనుగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో తుని పట్టణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యనమల దివ్య హాజరైయ్యారు తొలి సభ్యత్వాన్ని కుసుమంచి సత్యనారాయణకు అందజేసారు. ఈకార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కుసుమంచి శోభారాణి, టీడీపీ నేతలు మల్ల గణేష్,మోతుకూరి వెంకటేష్ ,రామచంద్ర రాజు, దంతులూరి శ్రీనివాసరాజు, పరవాడ తాతబాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల టీడీపీ అధ్యక్షుడు గాడి రాజబాబు అధ్యక్షతన కోటనందూరు మండలంలో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నికి శుభారంభం చేశారు. బొద్దవరంలో స్థానిక నాయకులు గెడ్డం కన్నయ్య నాయుడు,వేగి గోపి, కేంటిన్ స్వామి నాయుడు,ఎల్లపు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ రమణ,నందిక దేవత ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య కొత్తసభ్యత్వాలు అందజేసారు ఈ సందర్భంగా ఆయా సభల్లో మాట్లాడిన ఎమ్మెల్యే యనమల దివ్య తెలుగుదేశం పార్టీ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిందని నాడు ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు నిరుపేదల సంక్షేమానికి అనేక జన రంజక పథకాలను అమలు చేస్తున్నారు అన్నారు. పార్టీ సభ్యత్వం పొందిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాల పిల్లల ఉన్నత విద్యకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెంటకోట భాస్కర్ సత్యనారాయణ దంతులూరి,చిరంజీవ రాజు, గుడివాడ అప్పలనాయుడు, బోడపాటి సత్యనారాయణ, వెలగా వెంకట కృష్ణారావు, పోతల సూరిబాబు చిటికెల సత్యనారాయణ ఫేక్ నవాబ్ జానీ పాల్గొన్నారు

# జి జి హెచ్ లో ఫీల్డ్ అసిస్టెంట్ ను పరామర్శించిన కన్నబాబు

ప్రజాభూమి,కాకినాడ రూరల్



కరప మండలం పెనుగుదురు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ, గ్రామ నాయకుల వేధింపులు తట్టుకోలేక, ఆత్మహత్యాయత్నంకు పాల్పడి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పులపకూర సునీతను వై. ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మరియు కాకినాడ రూరల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కురసాల కన్నబాబు,గాజువాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్యలు పరామర్శించారు.

ఈ సందర్భంగా కురసాల కన్నబాబు మీడియాతో మాట్లాడుతూ, సంఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్న ఇంకా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయకపోవడం పోలీసు అధికారులు అలసత్వానికి అర్థం పడుతుందని, దీనికి పోలీస్ అధికారులు సమాధానం చెప్పాలని కోరారు. పెనుగుదురు జనసేన పార్టీ నాయకులు వేధింపులు తట్టుకోలేక ఒక దళిత చిరుద్యోగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై జనసేన అధిష్టానం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ స్పందించకపోవడం చాలా ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు. దీనిపై జనసేన నాయకులు,ప్రభుత్వం సమాధానం చెప్పాలని బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకూ వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# నిర్వాసితులకు న్యాయం చేయాలి - సిపిఐ

ప్రజాభూమి, వేలేరుపాడు



పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వలన నష్టపోతున్న విలీన మండలంలోని నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఇంటి విలువలు విషయంలో అవకతవకలు జరిగి నిర్వాసితులు నష్టపోతున్నారని వెంటనే ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలన్నారు. మంజూరైన జాబితా నుండి జగన్నాధపురానికి గ్రామానికి చెందిన 140 మంది పేర్లను తొలగించడానికి కారణాలు వెంటనే తెలపాలని డిమాండ్ చేశారు. ఒక్క గ్రామంలోనే ఇన్ని పేర్లు తొలగిస్తే మండల మొత్తం మీద ఎన్ని కుటుంబాలకు అన్యాయం జరుగుతుందోనన్నారు. నిర్వాసితుల జాబితాను వెంటనే అందరికీ తెలియజేయాలన్నారు. నిర్వాసితులు నష్టపోతున్న ప్రతి ఒక్క దానికి విలువ కట్టి ఆ విలువను నిర్వాసితులు అంగీకరించిన తర్వాత మాత్రమే ఈ ప్రాంతం నుంచి నిర్వాసితులను తరలించాలన్నారు. ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగి 60 సంవత్సరాలు దాటిన కుటుంబాల వారిని కూడా ఇంటి విలువలు జాబితా నుండి తొలగించారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయకపోతే రాబోయే రోజుల్లో మరిన్ని పోరాడాలి ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ డి వి సత్యనారాయణకు నిర్వాసితుల సమస్యలను తెలియజేస్తూ వాటిని పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, ఏపీజీఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిస రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రా మధు, పిట్ట వీరయ్య, కామయ్య, స్థానిక నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో ఆయుధ కర్మాగారం నిర్మించొద్దు సిపిఎం కార్యదర్శి - రవి

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏలూరుజిల్లా జీలుగుమిల్లి మండల సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండలకమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న "ఆయుధ కర్మాగారాన్ని" వెంటనే నిలుపుదలచేయాలని డిమాండ్ చేశారు . గత ప్రభుత్వంలో ఆయుధ కర్మాగారం పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు జరిగితే స్థానిక గ్రామస్తులందరూ ఒకేతాటిపై వచ్చి మాకొద్దు ఈ ఆయుధకర్మాగారం అంటూ వ్యతిరేకించారు.తొంణం గంగులు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ప్రస్తుతం కూటమిప్రభుత్వం మళ్లీ ఈవిషయాన్ని తెరపై తీసుకువచ్చి "ఆయుధ కర్మాగారం నిర్మించడమే" లక్ష్యంగా పెట్టుకొని పనిచేయడం గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేయటమే అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు.ఆయుధ కర్మాగారం నిర్మించడం విషయంలో కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో జన సమీకరణ చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలోపార్టీ మండల కార్యదర్శి తెల్లం.దుర్గారావు,ఎస్.సీతారామయ్య,దావీదు,ఎన్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: జిలుగుమిల్లి సీ ఐ వెంకటేశ్వరరావు.

ప్రజాభూమి,టి.నరసాపురం.



విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ జీలుగుమిల్లి సీ ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థులు ఎలా ప్రవర్తించాలి, ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల ఎంత అప్రమత్తంగా ఉండాలి, అసలు పోలీస్ అంటే ఎవరూ, పోలీస్ స్టేషన్ ఎలా ఉంటుంది, వైర్లెస్ సెట్లో ఎలా మాట్లాడాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా సమాజంలో ఒక సంఘటన జరిగితే అధికారులకు ఏ ఏ నంబర్లకు ఫోన్లో సమాచారం ఇవ్వాలి అనే అంశంపై విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.కార్యక్రమంలో ఆయన వెంట టి నరసాపురం ఎస్సై జయబాబు, ఏ ఎస్ ఐ జయకుమార్, సాయిసూర్య పాఠశాల కరస్పాండెంట్ పవన్,పాఠశాల విద్యార్థి ,విద్యార్థినులు పాల్గొన్నారు.

## డీఎస్సీ స్థానిక గిరిజనులతో భర్తీ చేయాలి.

### ఆదివాసీ సంక్షేమ పరిషత్,ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

ప్రజాభూమి,వేలేరుపాడు



స్థానిక గిరిజనులతోనే డీఎస్సీ భర్తీ చేయాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం అన్ని సచివాలయాల్లో వినతి పత్రాలను అందజేశారు. వేలేరుపాడు మండలంలో అన్ని గ్రామ సచివాలయాల్లో ఆదివాసి సంక్షేమ పరిషత్ , ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ, నిరుద్యోగుల ఆధ్వర్యంలో డి ఎస్ సి 2024 ఉపాధ్యాయ నియామకాల్లో మైదాన ప్రాంతం , ఐదవ షెడ్యూల్ ప్రాంతానికి కలిపి భర్తీ చేయవద్దని, కోరారు. ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ-5 వ షెడ్యూల్ ప్రాంతం (ఏజెన్సీ ఏరియా) కి ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఉపాధ్యాయ నియమకాలు స్థానిక గిరిజన అభ్యర్థులతో భర్తీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. అదే విధముగా .5 వ షెడ్యూల్ ప్రాంతంలో అన్ని ఐటీడీఏల ద్వారా ప్రత్యేక డిఎస్సీని ఏర్పాటు చేయాలని, వేలేరుపాడు మండలంలో అన్ని గ్రామ సచివాలయాల్లో వినతి పత్రాన్ని ఆదివాసి సంక్షేమ పరిషత్ , ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ , నిరుద్యోగుల సంఘం సభ్యులు పాల్గొని ఇవ్వడం జరిగింది .ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్,మండల అధ్యక్షులు పోట్ల మోహన్ దొర.సంక్షేమ పరిషత్ అధ్యక్షులు సోడే సీతారామయ్య,సోడే కళ్యాణ్ బాబు,నిరుద్యోగ విద్యార్థులు కారం నవీన్, మిరియాల రాము, బంధం ముత్యాలరావు, బంధం లక్ష్మి నారాయణ, మేఘన రోజా, ఆదివాసీ యువత పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ గా నమోదు కావాలి

### ఓట్ల నమోదు అవగాహన సదస్సు కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



నియోజకవర్గంలో ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఓటరుగా నమోదు చేయించుకోవాలని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు తెలిపారు. బుట్టాయిగూడెంలో శనివారం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఓట్ల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్, జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ , మద్దు తేజ, తదితరులు పాల్గొని, ప్రసంగించారు, సదస్సులో వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా నియోజకవర్గం గ్రాడ్యుయేట్ లు ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు కావడం ద్వారా మీకోసం పనిచేసే ప్రతినిధికి అండగా నిలవాలని కోరారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినటువంటి ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి గ్రాడ్యుయేట్ ఓటర్ గా నమోదుకు కృషి చేయాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఓటు వేయకపోయినా ఇప్పుడు ఓటు పొందవచ్చని తెలిపారు. కూటమి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్ ను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏడు మండలాల కూటమి మండల అధ్యక్షులు, మండల నాయకులు హాజరయ్యారు.

# ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం.

**ముఖ్యఅతిథిగా హాజరై, టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోదరుడు పుట్టా రవి కుమార్.**

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు



తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోదరుడు పుట్టా రవి కుమార్ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేందుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రవికుమార్ తెలిపారు. రూ.100లకు సాధారణ సభ్యత్వం, రూ. లక్ష కడితే వారికి శాశ్వత సభ్యత్వాన్ని తెలుగుదేశం పార్టీ అధిష్టానం కల్పించిందని రవికుమార్ తెలిపారు. 2024 సం,, నుండి 2026 సం,, వరకు రూ.100 సభ్యత్వంతో కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద భీమాతో పాటు కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం తెలుగుదేశం పార్టీ సాయం అందిస్తుందని రవికుమార్ స్పష్టం చేశారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో విజయవంతం చేయాలని రవికుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయానికి వచ్చే నాయకులు, కార్యకర్తలు, ప్రజలు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హై స్కూల్ ప్లస్( కాలేజీ ) రావికంపాడు ప్రజలకు వరం !ఎకరా ౭౦ సెంట్లు భూమి నిరుపయోగంగా ఉంది !

**ప్రభుత్వ స్పందించి ఈ స్థలాన్ని హై స్కూల్ ప్లస్ వినియోగించాలి!**
**గ్రామస్తుల డిమాండ్ చేస్తున్నారు!**

ప్రజా భూమి, కామవరపుకోట





ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం రావికంపాడు గ్రామంలో ప్రభుత్వం వారు కాలేజీ మంజూరు చేయడం రావికంపాడు గ్రామ ప్రజలకు, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు ,ఎంతో మేలు అని, ఎక్కడో దూరంలో ఉన్న కాలేజ్ నందు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడి, అధిక సొమ్ము చెల్లించి ఉన్నత విద్య చదువుకునే వారికి అందుబాటులోకి ఇంటర్మీడియట్ విద్యను తీసుకురావడానికి ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు యొక్క కృషి ఎంతో స్లాగనీయం అని చెప్పవచ్చు.గ్రామం లోని పెద్దలు హైస్కూల్ నిమిత్తం నాలుగు ఎకరాలు స్థలం కేటాయించడం జరిగింది. ఏలూరు జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిని ఆనుకొని నూతనంగా ఏర్పాటు చేసిన కళాశాల విద్యార్థులకు ఎంతో అందుబాటులో ఉన్నదని చెప్పవచ్చు. చుట్టుపక్కల నుండి 20 గ్రామాలు ప్రజలు ఈ కళాశాల సౌకర్యమును ఉపయోగించుకోవచ్చును. బైపిసి ఎంపీసీ,సీఈసీ, ఇంగ్లీష్ మీడియంలో చదువుకునే అవకాశం ఉంది. ఫీజులు నామ మాత్రమే. ప్రభుత్వము పుస్తకాలు, నోట్స్ లు,దుస్తులు,ఆహారం మొదలైనవి ఉచితంగా ఇస్తారు. ఆధునికమైన లేబరేటరీ, గ్రంథాలయం, ఉచిత బస్సు పాస్ సౌకర్యం, అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కలవు. విశాలమైనతరగతి గదులు, ఆటస్థలం, ఆహ్లాదకరమైన వాతావరణం కలదు. ప్రస్తుతం కళాశాల నందు సుమారు 15 మంది విద్యార్థులు చదువుకొనుచున్నారు. నిష్ణాతులైన, అనుభవం ఉన్న ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. బాలికలకు ముఖ్యంగా ఇది ఎంతో ఉపయోగపడుతుంది. గోపాల్ నగర్ కాలనీ,ఉప్పలపాడు, సాయంపాలెం, తిరుపతి పాడు, వల్లంపట్ల, మహాలక్ష్మి పురం, వెంకటాపురం ,తూర్పు ఎడవల్లి, కట్టవ పొదల వారి గూడెం, తూర్పు సాయంపా లెం,వెంకటాపురం ఎస్సీ కాలనీ,నులకానివారిగూడెం దేవులపల్లి, పుట్లగట్లగూడెం, గురవాయిగూడెం, చక్ర దేవరపల్లి, కొంగువారిగూడెం, లక్కవరం, సింగరాయ పాలెం, మొదలైన గ్రామ ప్రజలు తమ పిల్లలను ఈ కళాశాలలో చదివించడం వలన ఫీజు భారం తగ్గించుకోవచ్చును.రావికంపాడు గ్రామంలో హైస్కూల్ కు కేటాయించిన సుమారు ఎకరం 90 సెంట్లు స్థలం ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది . ఈ స్థలము చెత్తచెదారంతో నిండిపోతుంది. అసాంఘిక కార్యాలకు అనువుగా ఉంది. గ్రామంలోని ప్రజలు పెళ్లిళ్లకు, శుభ,అశుభ కార్యాలకు ఈ స్థలమును ఉపయోగిస్తున్నారు. స్కూల్ ప్రహరీ ఆనుకొని చెత్తాచెదారం పశువులు కోట్లు ఇచ్చేది వంటివి నెలకొల్పుతున్నారు. ఈ స్థలంలో కళాశాలను నిర్వహిస్తే ఎంతో బాగుంటుందని, ప్రభుత్వం వారు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఏలూరు పార్లమెంటు సభ్యులు పొట్ట మహేష్ యాదవ్ కూడా దృష్టికి తీసుకెళ్లడానికి సమయం అవుతున్నారు. ప్రజలు అనుకున్న విధంగా ఈ ప్రాంతంలో జూనియర్ కాలేజీ నెలకొల్పుతారని ప్రజలు ఆశిస్తున్నారు.

## అందుగుల రతన్ రావు ఆత్మహత్యపై సిఐ వివరణ: చింతలపూడి ఎక్సైజ్ సిఐ పి. అశోక్ పీసీ కామెంట్స్.

ప్రజా భూమి, కామవరపుకోట



రతన్ రావు ఆత్మహత్య పైన చింతలపూడి ఎక్సైజ్ సీఐ అశోక్ మాట్లాడుతూనేను చింతలపూడి ఎక్సైజ్ సిఐ గా ఇరవై రోజుల క్రితం జాయిన్ అవ్వడం జరిగింది ఈనెల24,గురువారం నాడు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్స్ వారి ఆదేశాలు మేరకు కామవరపుకోట మండలం లో నాలుగు చోట్ల అక్రమంగా మద్యం అమ్ముచున్న వారిపై దాడులు చేశాం అని చెప్పారు.ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ. లు అబ్దుల్ ఖలీల్, ఆర్ వి ఎల్. నరసింహారావు లు పాల్గొన్నారు.

నలుగురిని పట్టుకొని వారి వద్ద మద్యం బాటిల్స్ స్వాదినం చేసుకుని కేసులు నమోదు చేశాం అని చెప్పారు.ఈ దాడిలో భాగంగా తడికలపూడి లో అక్రమంగా మద్యం అమ్ముచున్న అందుగుల రత్నరావును తమ్ముడిని ని పట్టుకోవడం జరిగింది నీ చెప్పారు.సాయంత్రం సమయం లో అందుగుల రత్నరావు వచ్చి నేనే మద్యం అమ్మేది అని చెప్పగా వారి పైన ఎటువంటి అసభ్య పదజాలం వాడకుండా స్టేషన్ లో కూర్చో బెట్టి ఏడు గంటల సమయంలో పట్టు బడిన ముద్దాయిలు అందరినిఈ నెల 25.శుక్రవారం ఉదయం ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, షూరిటీ తీసుకుని స్టేషన్ కు రమ్మని చెప్పి వారిని ఇళ్లకు పంపించడం జరిగిందని ఆయన అన్నారు.ఈలోపు మాకు నల్లూరి ప్రభాకర్ అనే వైన్ షాప్ ఓనర్ ఫోన్ చేసి రత్నాకర్ కి నేనే బెల్ట్ ఇచ్చాను వదిలేయండి అని చెప్పాడు. అదే ప్రభాకర్ లోగడ రత్నాకర్ సారా అమ్మేవాడు అది మానేస్తాడు అని నేనే బెల్ట్ ఇచ్చాను అని చెప్పడం జరిగింది .మా సబ్ ఇన్స్పెక్టర్ ఈరోజు ఉదయం ముద్దాయిలు అందరికి స్టేషన్ కు రమ్మని ఫోన్ చేయగా రత్నాకర్ కుటుంభ సభ్యులు ఫోన్ లేపి పడుకున్నాడు అని చెప్పారు. తరువాత పురుగు మందు తాగినాడు అని చెప్పారు .రత్నరావు పురుగు మందు తాగి మా వలనే అని మా పేర్లు చెప్పి వీడియో పెట్టడం మాకు ఆశ్చర్యం కలిగించింది .నిన్న ఏడు గంటలకి మా దగ్గర నుండి వెళ్లే ముందు ఇకనుండి అమ్మను ఉదయం వస్తాను సార్ అని చెప్పి వెళ్ళాడు మా ఉన్నత స్థాయి అధికారులు చెప్పినట్లు అలాగే చట్ట రీత్యా మేము మా భాద్యతలు నెరవేరుస్తామని ఆయన చెప్పారు.న్యూస్ కవరేజ్ కోసం ముద్దాయిలు మేము కలిసి వున్నా ఫోటో న్యూస్ గ్రూపులో వచ్చింది,అది టీడీపీ గ్రూప్స్ లో సీఐ పెట్టించారు అనడం సరికాదు అన్నారు.మాకు ఏ రాజకీయ పార్టీలకు, పార్టీ వాట్సాప్ గ్రూపులకు సంభందం ఉండదు అని చెప్పారు.మేము చట్ట రీత్యా పని చేస్తాం. నిన్న పట్టుబడిన ముద్దాయిలను అసభ్య పదజాలం వాడటం గాని,ఇంకాఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం జరగలేదు అని చెప్పారు.పురుగు మందు తాగిన రత్నరావు క్షణికవేశం లో చేసిన పని అని అనుకుంటున్నా ఆయన అన్నారు.వారు హాస్పిటల్ నుండి త్వరగా కోల్కొవాని వాస్తవాలు చెప్పాలి అని అన్నారు. ఏది ఏమైనా ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అన్నారు.

## అక్వా ఉత్పత్తుల స్టాల్స్ ను పరిశీలించిన త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

ప్రజాభూమి, ఏలూరు



శనివారం ఉంగుటూరు నియోజకవర్గం ఉంగుటూరు మండలం గోపినాథపట్నం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ ఫౌండేషన్ అన్నదాన సత్రం వద్దకు త్రిపుర రాష్ట్ర గవర్నర్ శ్రీ నల్లు ఇంద్రసేనారెడ్డి విచ్చేయడం జరిగింది.ఈ సందర్భంగా విచ్చేసిన త్రిపుర గవర్నర్ గారికి ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ పత్సమట్ల ధర్మరాజు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలకాగా, పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తపన చౌదరి, పశ్చిమగోదావరి జిల్లా బిజెపి ఇంచార్జ్ గట్టిం మాణిక్యాలరావు ఉంగుటూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ శరణాల మాలతీ రాణి పాల్గొన్నారు. దీనిలో భాగంగా అన్నదాన సత్రం నందు ఆక్వారంగానికి సంబంధించి మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్వా ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ను చేపల, రొయ్య సాగు యొక్క ప్రక్రియ, పద్ధతులు, ఉపయోగించే మేతను స్థానిక అక్వా రైతులు, నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి గవర్నర్ పరిశీలించారు. అనంతరం ద్వారక తిరుమల నడిచి వెళ్లే భక్తులకు సౌకర్యార్థం కల్పించే శ్రీ లక్ష్మీ నారాయణ ఫౌండేషన్ అన్నదాన సత్రాన్ని గవర్నర్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ఆహ్వానం మేరకు ఆక్వా రంగానికి సంబంధించి చేపల పెంపకం, చేపల చెరువుల సాగు పద్ధతులు ప్రక్రియ లను తెలుసుకునేందుకు విచ్చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోనే చేపల ఎగుమతులు ఈ ప్రాంతం నుండే ఎక్కువ జరుగుతాయని తెలిపారు. ఈరోజు పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా ఆక్వా రంగానికి సంబంధించి అనేక విషయాలు తెలుసుకోవడం జరిగిందని అన్నారు.అనంతరం ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ మత్స్య రంగానికి చేయూత అందించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీని కల్పించటం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ఘట్టం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా మొదలైంది. బుట్టాయిగూడెం లోని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్, బొరగం శ్రీనివాసులు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి తెలుగుదేశం కార్యకర్త 100రూపాయలు కట్టి సభ్యత్వం రెన్యువల్ చేయించుకోవాలని, కొత్తవారు కూడా 100రూపాయలు కట్టి కొత్త సభ్యత్వం తీసుకోవచ్చని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జీవిత సభ్యత్వం రూ.100000 కట్టి సభ్యత్వాలు నమోదు చేయించుకోవచ్చని వివరించారు. పార్టీ సభ్యత్వం ఉన్న వ్యక్తులు ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే మట్టి ఖర్చులు కింద తక్షణం 10000 రూపాయలు తెలుగుదేశం పార్టీ తరపున అందజేస్తారని, ప్రమాద బీమా రెండు లక్షల నుండి 5 లక్షల రూపాయలకు పెంచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ

## గంటా సత్యనారాయణ 5 వ వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

### లంపకలోవలో టిడిపి నాయకుడు గొంతిన సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు



ప్రజాభూమి, ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవలో టిడిపి సీనియర్ నాయకుడు గొంతిన సురేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ గంటా సత్యనారాయణ 5వ వర్ధంతిని పురస్కరించుకుని కాకినాడ అంజు కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల కో ఆప్షన్ సభ్యుడు గంటా మహాలక్ష్మిరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా గొంతిన సురేష్ మాట్లాడుతూ స్వర్గీయ గంటా సత్యనారాయణ 2 సార్లు సర్పంచిగా,3 సార్లు సొసైటీ అధ్యక్షుడిగా పనిచేసి లంపకలోవ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.ఆయన 5వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులందరూ కలిసి ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణులు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు,కళ్ళజోళ్ళు పంపిణీ చేయడమే కాకుండా అవసరమైన వారికి ఉచితంగా తామే కంటి ఆపరేషన్లు చేయిస్తామని మీడియాకి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పంది బూరయ్య,నాయకులు లింగంపల్లి వెంకటేశ్వరరావు, గీసాల రాజబాబు, సిగిరెడ్డి భూపతిరావు,కుటుంబ సభ్యులు గంటా శ్రీనివాస్,గంటా రాంబాబు,గంటా నాగేశ్వరరావు,గొంతిన అబ్బాయి, అంజు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలేశ్వరం లో బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వం నమోదు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రత్తిపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ఏలేశ్వరం నగర పంచాయితీలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కౌన్సిలర్లైన బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.100 రూపాయలతో సభ్యత్వం పొందడం ద్వారా 5 లక్షల రూపాయల ప్రమాద భీమా పొందవచ్చనని టీడీపీ నాయకులు అభిమానులకు కార్యకర్తలకు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్, కౌన్సిలర్లు పెంద్ర శీను, కోణాల వెంకటరమణ, ఎండగుడి నాగబాబు, తెలుగుదేశం పార్టీనాయకులు,అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## లంపకలోవలో గొంతిన సురేష్ ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజా భూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో టిడిపి నాయకుడు గొంతిన సురేష్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా గొంతిన సురేష్ మాట్లాడుతూ టిడిపి అధినేత,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లుగా 100 రూపాయలతో సభ్యత్వం పొందడం ద్వారా 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా పొందవచ్చని గ్రామ టీడీపీ నాయకులకి వివరించారు.ఈ కార్యక్రమంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు గంటా మహాలక్ష్మి రావు,ఎంపీటీసీ పంది బూరయ్య,నాయకులు లింగంపల్లి వెంకటేశ్వరరావు, గీసాల రాజబాబు,సిగిరెడ్డి భూపతిరావు, గంటా శ్రీనివాస్,గంటా రాంబాబు, గంటా నాగేశ్వరరావు,గొంతిన అబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అవసరాలు తీర్చడంలో తల్లిదండ్రుల సహాయ సహకారాలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




పాఠశాల అవసరాలను గ్రహించి వాటి తీర్చేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని ఏలేశ్వరం మండలం జె.అన్నవరం గ్రామానికి చెందిన కొత్తూరు అప్పారావు ఈశ్వరమ్మ దంపతులు అన్నారు. జే అన్నవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యా ర్థుల అవసరం నిమిత్తమై 42 వేల రూపాయల వితరణతో కంప్యూటర్ ను కొని పాఠశాల ప్రధానో పాధ్యాయులు లక్ష్మణరావు, లాజరస్‌లకు శనివారం బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు లక్ష్మణరావు, లాజరస్‌లు కొత్తూరు అప్పారావు ఈశ్వరమ్మ దంపతులకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి గ ఉత్తమ సేవాలాందించి డాక్టర్ డి. తిప్పేనాయక్

### జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సాగిలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ జిల్లా రెవిన్యూ అధికారిగా డా.డి.తిప్పేనాయక్ 9 నెలలపాటు ఉత్తమ సేవలు అందించారని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లా రెవెన్యూ అధికారిని బదిలీ చేయడంతో శనివారం కలెక్టరేట్ లో డీఆర్వో తిప్పే నాయక్. కలెక్టరేట్ అధికారులు సిబ్బంది వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్ ఎస్ భావనా ఇతర అధికారులు .డీఆర్వో తిప్పే నాయక్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లి బాబు, కే.శ్రీరమణి, జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రతిభా స్కాలర్షిప్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన ప్రభుత్వ, ప్రభుత్వేతర ఆర్థిక సహాయం లభించని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించాలనే సదుద్దేశంతో అమెరికాలో స్థిరపడిన ఎన్ ఆర్ ఐ చెక్కపల్లి రమేష్ ట్రస్టీగా 2012-13 సంవత్సరం నుండి ప్రతిభా స్కాలర్షిప్ ట్రస్ట్ ప్రారంభించినారు. ఈ సంవత్సరం 2024-25లో ఐఐటి, ఎన్ఐటి, మెడిసిన్ లలో జాయిన్ అయ్యేవారు, ఎంసెట్ (ఇంజనీరింగ్) లో 10 వేల లోపు ర్యాంకు సాధించినవారు, ప్రతిభ ఆధారంగా,ఆర్థికంగా వెనుకబాటు ఆధారంగా, ట్రస్టు ద్వారా ఎంపిక చేయబడిన విద్యార్థులకు ఉపకార వేతనం అందజేస్తారు. వారు తదుపరి సంవత్సరంల లో ఆ ప్రతిభ కొనసాగిస్తే ఆ కోర్సు చివరి వరకు ప్రతి సంవత్సరం ఉప కార వేతనం వారికి అందజేయబడుతుంది. దరఖాస్తులను క్రింది లింక్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు. https://acrobat.adobe.com/id/urn:aaid:sc:AP:508599d8-1947-4eaa-9f64-159656557786 పూర్తిచేసిన దరఖాస్తులను వరుపుల చిట్టి బాబు గణపతి వెంకట సాయి బ్యాంకర్స్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా, ఏలేశ్వరం - 533429, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్. అనే చిరునామాకు పంపించాలని ట్రస్ట్ కార్యదర్శి ఎం. డి .ఇబ్రహీం ఖాన్ తెలియజేశారు. ఇతర వివరములకు 9951367872, 9948417174, 7396526411 గల నెంబర్లకు సంప్రదించగలరు.

## గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసి రానున్న మార్చి నాటికి ఇంటి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూడాలని చేయాలి

### -జిల్లా కలెక్టర్ షణ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లాలో గృహ నిర్మాణ పనులు వేగవంతం చేసి రానున్న మార్చి నాటికి ఇంటి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో హౌసింగ్, ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులు, అంగన్వాడి కేంద్రాలు తాగు నీరు, మరుగుదొడ్ల ఏర్పాటు, క్లోరినేషన్ పనులు, డంపింగ్ యార్డ్, అవసరమైన ప్రాంతాలు, మధ్యాహ్నం భోజనం నాణ్యత తనిఖీ, ఆర్వో ప్లాంట్లు పనితీరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో కలిసి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీ, ఏపీవో, డీఈ, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో హౌసింగ్ అధికారులు గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇంటి పనులు ప్రారంభించిన ప్రతిచోట తప్పనిసరిగా మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన సీసీ రోడ్లు పనుల్లో పురోగతి కనబరచాలన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి ట్యాంకుల క్లోరినేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వెంటనే తాగు నీరు, మరుగుదొడ్ల పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని వెల్ఫేర్ అసిస్టెంట్లు సక్రమంగా నాణ్యతను తనిఖీ చేసి వివరాలు యాప్ లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఈ నెల 25 నుంచి ప్రారంభమైన పశుగణన ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జెడ్పీ సీఈవో వీవీవీఎస్. లక్ష్మణరావు, డీపీవో వి.రవికుమారు, సీపీవో పీ.త్రినాథ్, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలి: కాకినాడ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ





ప్రజా సమస్యల ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేయాలని కాకినాడ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు.కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశం మందిరంలో ప్రజా ఫిర్యాదులపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా , ట్రైన్ కలెక్టర్ భావన , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఇప్పటివరకు పరిష్కారించిన దరఖాస్తులు, పరిష్కరించినవి సంతృప్తికరంగా ఉన్నయా.. లేవా, ఇంకా ఎన్ని అర్జీలను పరిష్కరించాలి, పరిష్కరించక పోవడానికి గల కారణాలు అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, శాస్వత పరిష్కారానికి కృషి చేయలన్నారు. ఈ సమావేశం ప్రతి వారము నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్క ఫిర్యాదును పరిశీలించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క ఫిర్యాదు గురించి సంబంధిత అధికారులకు పూర్తి అవగాహనతో సమావేశానికి హాజరుకావాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశాంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మందుల దుకాణాలకు వేలం తిరిగి నిర్వహించాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ,



జిల్లా సమాఖ్య నిర్వహించిన జనరిక్ మందుల దుకాణాల వేలంలో స్పష్టత కొరవడిందని అందువల్ల తిరిగి వాటికి వేలంపాట నిర్వహించాలని పలువురు పాటదారులు విజ్ఞప్తి చేశారు. ఎటువంటి నియమ నిబంధనలు లేకుండా పిలిచారని దీన్ని మరోసారి నిర్వహించాలని వారు కోరారు. శనివారం కాకినాడలోని డిఆర్డిఏ కార్యాలయంలో కాకినాడ జిల్లాలో కాకినాడ, పిఠాపురం, పత్తిపాడు ఆసుపత్రులలో ఉన్న జనరిక్ మందుల దుకాణాలకు టెండర్లను నిర్వహించారు. ఈ టెండర్లలో కాకినాడ దుకాణానికి 14, ప్రత్తిపాడుకు మూడు, తునికి ఏడు టెండర్లు రాగా మరో 28 టెండర్లు నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో తిరస్కరించారు. మూడేళ్ల కాల పరిమితిగాను కాకినాడకు మూడు లక్షల 45 వేల రూపాయలు, ప్రత్తిపాడుకు 21,699, తునికి 1,21, 999 రూపాయలకు పాటదారులు ఆయా దుకాణాలను దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో పాల్గొన్న పాటదారులు పలు సన్యాసులు, విధానాలు, సందేహాలను అడగగా దీనిపై అధికారులు వారికి సరైన రీతిలో సమాధానం ఇవ్వలేకపోయారు. వేలం పాటలో హెచ్చుపాటకు పాడి దక్కించుకోవడం తగదని వారు చెప్పారు. పేదవాళ్ళకు తక్కువ ధరకే విక్రయించాల్సిన మందులను పాటల వల్ల అధిక రేట్లకు విక్రయం చేయాల్సిన పరిస్థితి వస్తుందని వారు చెప్పారు. తామడిన సందేహాలకు, సమాధానాలు ఇవ్వాలని పాటదారులు పట్టుబడ్డగా ఈ విషయాన్ని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్తామని సమాఖ్య అధికారులు చెప్పారు. అంతవరకు దుకాణాలు ఎవరికి కేటాయించవద్దని తిరిగి మరిన్ని పూర్తి వివరాలతో టెండర్లు పున:పిలవాలని పాటదారులు సూచించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నానికి కారకులను అరెస్టు చేయాలి

### ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ వేధింపులు ఆపాలి.

### భాదితురాలిని పరామర్శించిన సిఐటియు నేతలు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిజిహెచ్ లో వైద్యం పొందుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ సునీతను పరామర్శించిన సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షురాలు జి బేబీరాణి, సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలక వెంకటరమణ సునీత యొక్క ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూకరప మండలం పెనుగుదురు గ్రామానికి చెందిన పులపకోరి సునీత అనే మహిళ ఫీల్డ్ అసిస్టెంట్ గా 15 సంవత్సరాల కాలం పైబడి నుంచి పని చేస్తూ ఉంటే ఈమెను కాదని మరొక వ్యక్తిని ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి చెందిన నాయకులు ఈమెపై పలుమార్లు ఒత్తిడి తీసుకువచ్చి వేరే ఆమెను ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించడానికి తీవ్ర కృషి చేశారు. అంతేకాకుండా సునీత ఒప్పుకోకపోతే బెదిరింపులు కూడా చేశారు. మరోపక్క తప్పుడు ఆరోపణలు చూపించి ఈమెను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దానితో మనస్తాపం చెందిన సునీత పాయిజన్ తీసుకుంది ఈ పాయిజన్ తీసుకోవడానికి కారకు లైన నాయకులపై, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మండలంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పై రాజకీయ వేధింపులు ఆపాలని అన్నారు. రాజకీయ వేధింపులు ఆపకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ ఐక్యం చేసి పోరాటం చేయడానికి సిద్ధపడతామని హెచ్చరిక జారీ చేశారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు ఈ విషయం పట్ల శ్రద్ధ తీసుకుని కారకులను కఠినంగా శిక్షించాలని అన్నారు.

## నవంబర్8న బాలదాసులతో శ్రీవారివ్రతపూజ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



పూర్ణహృదయ ఆరాధనతో తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామివ్రతాన్ని నిర్వర్తించి ధర్మ పరివర్తనతో జీవితాన్ని ఆచరించే మానవ జన్మకు వంశపారం పర్యంగా ప్రకృతి పరమైన అనంతకోటి శుభఫలితాలు శీఘ్ర గతిన సిద్ధిస్తాయని గణపతి పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. శ్రీవారి 56వ జపయజ్ఞ పారాయణ సందర్భంగా సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలోని గణపతి పీఠంలో సప్తగిరులతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి దశకలశాలను ప్రతిష్టి చేసి గోవింద సహస్రనామపారాయణతో పుష్పార్చననిర్వహిం చారు. విఘ్నేశ్వర వేంకటేశ్వర స్వామి వార్లకు పంచామృతా లతో అభిషేకించారు. ఉపవాస దీక్షలు చేసిన 42 మంది ముత్తైదువు లకు పసుపు కుంకుమ గాజులు రవిక తాంబూ లాలు ప్రదానంచేశారు. పీఠం16 వ వార్షికంలో తిరుమల పాదయాత్ర స్వయంభు గణపతికి పూర్ణకవచ ధారణ యజ్ఞంజరిగిన సంద ర్భంగా టిటిడి సమ ర్పించిన శ్రీవారి పాదాల ప్రతిష్ట 108 వారాల జపయజ్ఞ పారాయణ జరుగుతు న్నదన్నారు. నవంబర్ 8న 58వ జపయజ్ఞ పారాయ ణగా బాల దాసులతో శ్రీవేంకటేశ్వర స్వామి వారి వ్రతం జరుగుతుం దని తెలియజేసారు. శ్రీవారి సేవా సమితి సభ్యులు మహాలక్ష్మి వరలక్ష్మి నూకలక్ష్మి సంధ్యారాణి పద్మజ లక్ష్మీదేవి రమాదేవి శ్రావణి మంగతాయారు నూకరత్నం కనకదుర్గ గంగాభవాని ముత్యాల మ్మ నూకాలమ్మ మున్నగు వారు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు గొల్లపాలెం విద్యార్థి రోహిత్ !

ప్రజాభూమి, రామచంద్రపురం.





జమ్మూ కాశ్మీర్ రాజధాని శ్రీనగర్ లో నవంబర్ 6 నుండి జరిగే సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ జాతీయ స్థాయి పోటీల లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెం విద్యార్థి దున్నా రోహిత్ ఎంపిక అయ్యాడు . ఈమేరకు శనివారం అని హెచ్ ఎం ఎస్ ఎస్.బి సుశీలా మణి తెలిపారు. గత సెప్టెంబర్ నెల లో ఆర్ డి టీ అనంతపురంలో జరిగిన రాష్ట్ర సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రోహిత్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని పీడీ జి.సునీల్ కుమార్ తెలిపారు.రోహిత్ ని సర్పంచ్ పి. ప్రసన్న మౌనిక,ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరి, ఎంపీటీసీ జొన్నకూటి సత్య పద్మజ,ఎస్ ఎం సి చైర్మన్ కొలిశెట్టి సత్యం,గ్రామ పెద్దలు నున్న కాశి,చంద్రు వీర్రాజు చౌదరి, , గుబ్బల యేసు రాజు,అంగర కృష్ణ, తోట కృష్ణ,వడ్డి శ్రీను, అంగర శ్రీను ,ఉపాధ్యాయులు తదితరులు రోహిత్ ని ఈసందర్భంగా అభినందించారు.

## వడ్డీగూడెం శివాలయం వద్ద సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాన్ని దోచుకెళ్లిన దొంగలు





ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండల పరిధి వడ్డే గూడెం గ్రామం వద్ద ఉన్న శివాలయ ప్రాంగణంలో ఉన్న సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాన్ని దొంగలు దోచుకెళ్లిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి దుండగులు సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాన్ని విరగొట్టి తీసుకొని వెళ్ళిపోయారనీ, ఈ విషయాన్ని ఉదయం స్థానిక గ్రామస్తులు చూసి విగ్రహాన్ని గుణపాలతో విరగ్గొట్టి తీసుకొని వెళ్ళిపోయినట్లు గ్రహించారు. వడ్డీగూడెం గ్రామంలో నున్న సతీ పార్వతి రుద్రకోటేశ్వర స్వామి ఆలయం చాలా పురాతన ఆలయం, ఈ ఆలయాన్ని ఐదు వందల ఏళ్ల క్రితం కాకతీయుల కాలంలో నిర్మించారు. ఈ ఆలయంలో వెలసిన రుద్రాకోటేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే స్వామిగా, ఎంతో మహిమగల స్వామిగా ఈప్రాంత ప్రజలు విశ్వసిస్తారు. ఈ పురాతన శివాలయం ఆవరణలో ప్రతిష్టించిన సుబ్రహ్మణ్యస్వామి ఆలయం పురాతన మైనదికాదు, దాదాపు నాలుగు సంవత్సరాలు క్రితం నిర్మించారు. పురాతన విగ్రహాలు అపహరణ చేశారంటే అదివేరే విషయం, కానీ ఈ విగ్రహాన్ని ఇటీవల కాలంలో నిర్మించిన విగ్రహాన్ని దొంగలు ధ్వంసం చేసి అపహరించుకు పోయారు, ఈ పని ఎవరో ఆకతాయిలు చేసిఉంటారని ఆలయ చైర్మన్ బొర్రా ఆదినారాయణ తెలిపారు. సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాన్ని దొంగలు దోచుకెళ్లిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్ తోపాటు ఆలయ చైర్మన్ బొర్రా ఆదినారాయణ, టీడీపీ నాయకుడు బొర్రా నరేష్ కుమార్, సిద్దు వడ్డీగూడెం శివాలయం వద్దకు చేరుకుని ఘటన జరిగిన ప్రదేశాన్ని, ఆలయం చుట్టూ ప్రక్కల అంతా పరిశీలించారు.

## రూ.100 సభ్యత్వం తో టిడిపి కార్యకర్తలకు రూ.5 లక్షల వరకు ప్రమాద భీమా: వెన్నా శివ.

ప్రజాభూమి శంఖవరం :



తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం... పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలు, నేతల త్యాగాలను దృష్టిలో పెట్టుకుని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు రూ.100 సభ్యత్వంతో టీడీపీ కార్యకర్తలకు రూ.5లక్షల వరకు ప్రమాద భీమా అమలు కానుందని కావున నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త టిడిపి సభ్యత్వం తీసుకోవాలని టిడిపి సీనియర్ నేత, టి యన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు కత్తిపూడి గ్రామానికి చెందిన వెన్నా ఈశ్వరుడు(శివ) పిలుపునిచ్చారు. శివ మాట్లాడుతూ లక్ష రూపాయలు చెల్లించిన వారికి టిడిపి నుంచి శాశ్వత సభ్యత్వం అందించనున్నారని, స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదును ఉద్యమంగా చేపట్టాలని అన్నారు. సభ్యత్వ నమోదు పకడ్బందీగా చేపట్టాలని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే సత్య ప్రభకు వచ్చిన మెజార్టీ స్థాయి కంటే రెట్టింపు సభ్యత్వ నమోదు జరగాలని దీనికోసం ప్రతీ కార్యకర్త అందరినీ కలుపుకొని సమిష్టిగా ఉంటూ సభ్యత్వ నమోదు చేయాలని శివ అన్నారు.

## ఆదర్స్ కళాశాలలో ముగిసిన టెక్ ఫెస్టివల్

ప్రజాభూమి,గొల్లప్రోలు




గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల నందు గత మూడు రోజులుగా కొనసాగు తున్నటువంటి టెక్ ఫెస్టివల్ శనివారంతో ముగిసింది. మూడో రోజు కార్యాచరణలోని భాగంగా శనివారం గత రెండు రోజులుగా విద్యార్థులు నేర్చుకున్నటువంటి ప్రాజెక్టులను ప్రదర్శించి పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రముఖ ఐబీఎం సంస్థ ప్రతినిధి దుగ్గిరాల భరత్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హ్యాక్ తాన్ వంటి కార్యక్రమాలు విద్యార్థులలోని దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఎంతగానో దోహద పడతాయని తెలియజేశారు. అనంతరం స్మార్ట్ బ్రిడ్జి ప్రతినిధి యుక్తేష్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వము వారి యొక్క విజయాలకు చిహ్నమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బుర్రా అనురాధ డైరెక్టర్ అఖిలేష్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు డిప్లొమా ప్రిన్సిపల్ వైవిఎన్ రాజశేఖర్ అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి పులివెందుల టౌన్

నేడు పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతున్నదని విద్యుత్ జేఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ అమర్చే సందర్భంగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, చెన్నారెడ్డి కాలనీ, పుల్లారెడ్డి హాస్పిటల్, చిన్నన్న రూములు, నగరగుట్ట రాక్ చర్చ్ తదితర ఏరియాలలో విద్యుత్ సరఫరాలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు అధికారులు సహకరించాలని ఆయన కోరారు.

## కూటమి నేతల అక్రమాలకు అడ్డేది...రాజానగరంలో విచ్చల విడిగా అక్రమ గ్రావెల్ తరలింపు...

**నిత్యం వేలాది లారీలతో టన్నుల కొద్ది అక్రమ గ్రావెల్ వివిధ ప్రాంతాలకు తరలింపు..**

**రాజానగరంలో చెలరేగిపోతున్న కూటమి నేతలు...**

**అర్ధరాత్రి మట్టి తరలిస్తున్న లారీలను భూపాలపట్నం గ్రామం లో అడ్డుకొని రోడ్డుపై బేటాయించిన జక్కంపూడి విజయ లక్ష్మి..**

**రాజానగరం నియోజక వర్గంలో ప్రజల సంక్షేమం కన్నా ఇసుక మరియు మద్యం ఆదాయం పైనే అధిక ప్రయారిటీ**





ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం

రాజానగరం మండలం, భూపాలపట్నం గ్రామంసమీపంలో పగలు,రాత్రి అనే తేడా లేకుండా మట్టి,ఇసుకను దోచుకోవడమే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయ లక్ష్మి పేర్కొన్నారు.శుక్రవారం అర్ధరాత్రి రాజానగరం మండలం పాత తుంగపాడు గ్రామం నుండి దూళ్ళ గ్రామా నికి తరలిస్తున్న అక్రమ గ్రావెల్ కు సంబంధిం చిన 8 టిప్పర్ లారీలను భూపాలపట్నం గ్రామం లో స్థానిక గ్రామస్తులతో కలిసి జక్కంపూడి విజయలక్ష్మి అడ్డుకున్నారు.మూడు గంటలకు పైగా స్థానికులతో కలిసి రోడ్డుపై బేటాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు రంగప్రవేశం చేసి సంబంధిత లారీలను పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడు స్తుందని,ఉచిత ఇసుక అనే పేరు చెప్పి రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్య పెడు తూ ఒక యూనిట్ ఇసుక కోసం నేడు వేలాది రూపాయలు వెచ్చించవలసి వస్తుందన్నారు. రాజా నగరం నియోజక వర్గంలో అవినీతి, అక్రమాలు, సహజ వనరుల దోపిడీలు,మాదక ధవ్యాలకు నిలయంగా మారిందని,కూటమి నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకుని సహజ వనరుల దోపిడీ,తవ్వకాల్లో వేలాది లారీలతో టన్నుల కొద్ది మట్టిని అక్రమంగా తరలిస్తూ ఎవరైనా ప్రశ్నిస్తే, అధికారం మాదే మమ్మల్ని ఎవరూ ఆపలేరంటూ విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారన్నారు.రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం మరియు మహిళలపై జరుగుతున్న హత్యా చారాలపై ప్రభుత్వం ఏటువంటి చర్యలు చేపట్టకపోగా ఇసుక మరియు మద్యం షాపుల మీద వచ్చే ఆదాయం పైనే ఈ ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ వహిస్తుందన్నారు.ఈ ప్రభుత్వంలో మాటలు కోటలు దాటుతున్నా యని,చేతలు కనీసం గడపలు కూడా దాటడం లేదని ఆమె తీవ్రంగా విమర్శించారు.ఎవరైతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన, చేస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన వారిని ఇబ్బంది పెట్టే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజానగరం నియోజక వర్గంలో అరాచకాలు తప్ప,అభివృద్ధి ఎక్కడ కనబడటం లేదన్నారు. సీతానగరం మండలంలో జన సైనికులు మద్యం షాపులోని వాటాలు కేటాయించాలని లేదంటే మద్యం అమ్మకాలు నిరోధిస్తామని బహిర్గతంగా చెబుతుంటే నియోజకవర్గంలో ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో మనకి స్పష్టంగా అర్థమవుతున్నా యని,వాటాల మీద ఉన్న శ్రద్ధ నియోజకవర్గ ప్రజల సంక్షేమంపై నాయకులకు లేదన్నారు.40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను ఏప్పుడు కూడా తుంగలోకి తొక్కుతానే ఉంటాడని ఏ రోజున కూడా ఇచ్చిన హామీని అమలు చేసే అలవాటు ఆయనకు లేదన్నారు.మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రమం తప్పకుండా అమలు చేసిందని కానీ నేడు ఈ కూటమి ప్రభుత్వము ఏర్పడిన 4 నెలలోనే ప్రజలకు రోత పుట్టించే విధంగా తయారయ్యిందన్నారు.

రాజానగరం నియోజక వర్గంలో బాధ్యతయుతంగా వ్యవహరించవలసిన అధికారులందరూ కూటమి ప్రభుత్వానికి తొత్తులుగా పనిచేస్తున్నారని,రాజానగరం తాసిల్దార్ కు పలుమార్లు ఫోన్ చేసినా ఎటువంటి స్పందన లేదని,గతంలో కూడా కలవచర్ల అక్రమ గ్రావెల్ సంఘటనలో కూడా స్పందించలేదని,ఈ వ్యవహారంలో వాళ్ళకి కూడా ఏదైనా భాగస్వామ్యం ఉందా అనే ప్రశ్న తలెత్తుతుందన్నారు.

ఈ భారీ వాహనాలు తిరగడం వలన గ్రామంలో రోడ్లు ధ్వంసం కావడమే కాకుండా,ఎర్ర మట్టి తరలిస్తున్న టిప్పర్ లారీలు ప్రమాదభరితంగా వెళుతుండటంతో ప్రజల ప్రాణాలకు భద్రతా లేకుండా పోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.రాజానగరం నియోజక వర్గంలో తప్పుడు వ్యవహారాలు నడుపుతున్న వారిపై అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో పోరాటాలు చేసి వారిని నిలదీసే కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంతం దుర్గారావు, తోరాటి సోమరాజు,తోరాటి గోవిందు, మరుకుర్తి వెంకటేశ్వరరావు,రత్నారావు,రాజు,నూరిబాబు,కోడి కోట,అడపా అనిల్, శివ,భారీ స్థాయిలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విశ్వజనీనమైన ఆలోచనలతో పరిశోధన చేయాలి వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో రీసెర్చ్ మెథడాలజీ అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. శనివారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పరిశోధన అనేది నిరంతరం జరగాలని, ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా విశ్వ జనీనమైన ఆలోచనలతో పరిశోధనలు ముందుకు సాగాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన పులపా సుబ్బారావు మాట్లాడుతూ ఇతిహాసాలైనా రామాయణం మహాభారతం బైబిల్ ఖురాన్ మరియు బౌద్ధ గ్రంథాలపై అనేక పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. పరిశోధనలు ఒక ప్రాంతానికే పరిమితం అవుతున్నాయని, అపరిమిత దృష్టితో పరిశోధనలు చేయాలన్నారు. ప్రోగ్రాం డైరెక్టర్స్ డా. ఎన్ ఉదయభాస్కర్, డా. పి. ఉమామహేశ్వరిదేవి మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాప్ ల ద్వారా విద్యార్థుల్లో పరిశోధన పట్ల ఆసక్తి పెరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ప్రిన్సిపాల్ ఆచార్య డి జ్యోతిర్మయి, రిసోర్స్ పర్సన్స్ డా. శ్రీరామరాజు, డా. జె. రవిశంకర్, ఆచార్య కె రమనేశ్వరి, అధ్యాపకులు రాజేంద్రప్రసాద్, పద్మవల్లి, రమేష్, అమ్మిరెడ్డి, లలితా రాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి తెదేపా పెద్దపీట!ఎల్లప్పుడు కార్యకర్తలే టీడీపీకి బలం

**రామచంద్రపురంలో భారీస్థాయిలో సభ్యత్వాలు నమోదు.**

**టిడిపి సీనియర్ నేత వీర్రాజు చౌదరి.**

ప్రజాభూమి,రామచంద్రపురం.



కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు పెద్దపీట వేస్తుందని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించ బడుతుందని టిడిపి సీనియర్ నేత చంద్రు వీర్రాజు చౌదరి పేర్కొన్నారు.

ఈ మేరకు శనివారం కాజులూరు మండలం తణుకు వాడ గ్రామం నుండి మండల స్థాయి టిడిపి శ్రేణులతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు 2024 - 2026 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వీర్రాజు చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నాడు నేడు ఎల్లప్పుడూ కార్యకర్తలే బలమని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం జరిగి మరణించినప్పుడు వారి కుటుంబాలకు ఆదుకొనేందుకే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని, కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణించినప్పుడు వారి కుటుంబాలకు పార్టీ సభ్యత్వ నమోదు ద్వారా యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని, మరణించిన కార్యకర్తల కుటుంబాల పిల్లలకు విద్య వైద్య నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, పార్టీ సభ్యత్వ నమోదు వాట్సాప్, టిడిపి యాప్, టెలిగ్రామ్ ద్వారా 100 రూ చెల్లించి పొందవచ్చని, వంద రూపాయలు చెల్లిస్తే సభ్యత్వంతో పాటు 5 లక్షల రూపాయలు ప్రమాదమే భీమా మరియు సహజ మరణానికి మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్క కార్యకర్త దగ్గర ఉండి సభ్యత్వ నమోదు చేయించుకోవాలని ఇప్పటికే సభ్యత్వం ఉన్నవారు పునరుద్ధరించు కోవచ్చునని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలోనే రామచంద్రపురం నియోజకవర్గంలో మంత్రి సుభాష్ సారథ్యంలో అత్యదిక స్థాయిలో సభ్యత్వాలు నమోదు చేసేందుకు కృషి చేస్తున్నట్లు చౌదరి తెలిపారు ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పేపకాయల నారాయణ రావు, గ్రామకమిటి అద్యక్షులు పితాని సూరసేనుడు,మండల బిసి సెల్ అద్యక్షులు వల్లు అర్జున రావు, క్లస్టర్ ఇన్చార్జి వనుం వీరబ్రహ్మం, పోతురాజు భీమారావు . శలపాక సర్పంచ్ పోతుల గనిరాజు, బూత్ ఇన్చార్జ్ వనుం బాలకృష్ణ,పితాని సతీష్, పితాని వీరాఘవులు ,అంగర కృష్ణ, పితాని పుల్లయ్య, సూదికొండ రాముడు, రాచపల్లి శ్రీను, బెల్లుబోయిన ట్రైలర్, పితాని సత్యనారాయణ , మండల, గ్రామస్థాయిలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తో కుటుంబానికి భరోసా


ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది ఈ రోజు పిఠాపురం పట్నం 14 వార్డులో రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.

తెలుగుదేశం పార్టీ స్థాపించిన ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి తమ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకున్నారు.అనంత 14 వార్డు చిట్టికరణాల వీధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రచార ప్రారంభించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లుమల్లు విజయకుమార్ పాల్గొని ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు ఆవశ్యకతను వివరించి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయంగా ఇప్పటివరకు ప్రమాద బీమా కింద రూ. 102 కోట్లు, సహజ మరణం ఇతర సమస్యలకు రూ. 18 కోట్లు,పిల్లలు చదువు నిమిత్తం రూ. 2 కోట్ల 35 లక్షలు సాయం చేసారన్నారు. అన్నారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తో కుటుంబానికి భరోసా కలుగుతుందని అందుకనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారని కొనియాడారు.

ఎప్పటిలానే నూతన సభ్యత్వానికి, రెన్యూవల్ కి సభ్యత్వ రుసుము కేవలం రూ.100 మాత్రమేనన్నారు.నూతనంగా లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా 2లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయలకు పెంచుతున్నామన్నారు.సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు ఇస్తున్నారన్నారు.సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబ సభ్యులకు విద్య,వైద్య,ఉపాధి కోసం సాయం అందిస్తుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ సభ్యత్వ నమోదు ను వినయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమం మున్సిపల్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ నల్ల శ్రీనివాస్ కోళ్ల బంగారు బాబు రాయుడు శ్రీనుబాబు వరదా వరద సత్తిబాబు పిఠాపురం మండలం నాయకులు కత్తిమల గంగాధర్ మడికి ప్రసాదు గుండ్ర సుబ్బారావు అని సత్యానంద రెడ్డి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## మహేశ్వర్ రెడ్డిని పరామర్శించిన వైఎస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

సింహాద్రిపురం మండలం నంద్యాలం పల్లి లో శుక్రవారం రాత్రి ప్రత్యర్థుల రాళ్లదాడి లో గాయపడి న వైఎస్సార్సీపీ నాయకులు మహేశ్వర్ రెడ్డిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు ఆసుపత్రికి చేరు కుని ఆయన పరామర్శించారు. మహేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను వివరాలు అడిగి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

ప్రజాభూమి

అనంతపురము

# రొళ్ల లో టిడిపి సభ్యత నమోదు

ప్రజాభూమి,మడకశిర



రొళ్ల మండలం వటే బెంట్టా గ్రామంలో శనివారం టిఎన్ టీయుసి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి స్వామి, కుంచిటిగా వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప మండల కన్వీనర్ దాసిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రూ.100 చెల్లించి టిడిపి సభ్యత్వ నమోదు చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు.రూ.5 లక్షల వరకు బీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జికె ఈరన్న, ఆర్ టి ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ భరత్ ,హేమంత్, నాయకులు రవికుమార్, నాగేంద్ర, ముదుపే గౌడ్, రంగప్ప, తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల్ని ఓదార్చిన మడకశిర ఎమ్మెల్యే సతీమణి

ప్రజాభూమి,మడకశిర



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మడకశిర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మనోహర్ కుటుంబ సభ్యుల్ని శనివారం మడకశిర శాసన సభ్యులు ఎంఎస్ రాజు సతీమణి ఉమాదేవి వారి స్వగృహానికి వెళ్ళి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని, వారి పిల్లల చదువులకు,కుటుంబ యోగక్షేమాలకు తమ వంతు సహాయ సహకారాలు కచ్చితంగా ఉంటాయని హామీ ఇచ్చారు.చిన్న వయసులోనే మనోహర్ అకాల మృతి చెందడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు.

# అనంతలో ఎంపీ సమక్షంలో టీడీపీ సభ్యత్వ నమోదు

ప్రజాభూమి, అనంతపురము



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నగరంలోని ఎంపీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ తమ కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చొరవతో జాతీయ రహదారి మంజూరుకు మోక్షం

## వాణిజ్య రవాణాకు కేంద్ర బిందువుగా మారనున్న మడకశిర

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి


ప్రజాభూమి,మడకశిర



రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో జాతీయ రహదారి మంజూరుకు మోక్షం కలిగి వాణిజ్య రవాణాకు కేంద్ర బిందువుగా మడకశిర మారనుందని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి పేర్కొన్నారు. శనివారం మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరులతో మాట్లాడుతూ..పింఛను పంపిణీ కార్యక్రమంలో భాగంగా మడకశిర మండలం గుండుమలకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రహదారుల పై అందించిన వినతులపై స్పందించారన్నారు.అందులో భాగంగా కర్ణాటక రాష్ట్రం హిరియురు నుంచి మడకశిర మీదుగా పుట్టపర్తి మండలం జగరాజులపల్లి వరకు జాతీయ రహదారి ఏర్పాటు కోసం జాతీయ రహదారి అధికారులు సర్వే చేసి కేంద్రానికి నివేదిక పంపినట్లు తెలిపారు.త్వరలోనే కేంద్ర మంత్రిని కలిసి జాతీయ రహదారి పనులు ప్రారంభించేలా చూస్తామని హామీ ఇచ్చారు.మడకశిర నియోజకవర్గంలోని అన్ని మండలాలను కలిపేలా ఈ జాతీయ రహదారి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ జాతీయ రహదారి ఏర్పాటుతో మడకశిరలో అనేక పరిశ్రమలు రావడంతో పాటు, ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల్లోని పెద్ద పెద్ద పట్టణాలకు వాణిజ్య రవాణాకు కేంద్ర బిందువుగా మడకశిర మారుతుందన్నారు.పుట్టపర్తి మండలం జగరాజపల్లి బైపాస్ నుంచి,పెనుకొండ, చేరుకూరు, మురరాయనపల్లి, మడకశిర,జమ్ములబండ, కుమ్మర నాగేపల్లి, అల్దహళ్లి,హాలుకూరు, ఆమరపురం, మీదుగా కర్ణాటక రాష్ట్రం ధర్మపురం, చిల్లహళ్లి, మస్కల్ బైపాస్ ల నుంచి హిరియూరుకు ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రొళ్ల మండల కన్వీనర్ దాసిరెడ్డి, తదితర స్థానిక టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

ప్రజాభూమి, హిందూపురంటౌన్




హిందూపురం రూరల్ మండలంలోని సంతేబిదనూరు లో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు అనూరాధ ఆధ్వర్యంలో శనివారం ధన్వంతరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యురాలు అనూరాధ మాట్లాడుతూ, ఈ నెల 29న ధన్వంతరి జయంతి ఉందన్నారు. జయంతిని పురస్కరించుకుని ఈ సంవత్సరం ఆయుర్వేదం ప్రపంచ ఆరోగ్య కోసం నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వం నమోదు ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురంటౌన్



హిందూపురం పట్టణంలో శనివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ వ్యాప్తంగా టీడీపీ సభ్యత్వం నమోదును వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. లక్ష్యాలను చేరుకోవాలని వార్డు ఇన్చార్జులకు సూచించారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. సాగునీటి వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వైసీపీ హయాంలో అరాచక పాలన చేయడంతో ప్రజలు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి ఉచిత భీమా సౌకర్యం ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వార్డు ఇన్చార్జులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల హామీలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్,

ప్రజాభూమి, అనంతపురము

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి మాట్లాడుతూ, కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలు హామీలపై దృష్టి సారించాలని సూచించారు. "ఒకవైపు పేదల సమస్యలు పీడిస్తున్నాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపింది. నిత్యావసర సరుకుల ధరల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేసింది," వారు తప్పు పట్టారు. కేంద్రం ఇచ్చే నిధులు పార్లమెంటు స్థానాల కోసం జనాభా పెంచుకోమని కోరడం ఏమిటని, ఇది చాలా హాస్యాస్పదమని విమర్శించారు. కూటమి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ముఖ్యంగా పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెప్పిన మాట ప్రకారం పేదలకు వెంటనే నివేశిత స్థలాలు ఇవ్వాలని, ప్రభు త్వమే 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్లపై నవంబర్ 18వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ ధర్నాలో గ్రామీణ ప్రాంతాల వ్యవసాయ కూలీలు, ఇండ్లు లేని నిరుపేదలు వారి వ్యక్తిగత అర్జీలతో వచ్చి ధర్నాలను జయప్రదం చేయాల న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని వ్యవసాయ కూలీ లకు కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సుల అమలు పరిచి, భూమిలేని ప్రతి కుటుంబానికి ఒక హెక్టార్ భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ధర్నాలో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలు పాల్గొని జయప్రదం చేయా లని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ పెరుగు సంగప్ప, బండారు శివ, నాగమణి పాల్గొన్నారు.

# బాణాసంచ విక్రయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు

## -అనుమతులు రాక ముందే విక్రయిస్తే సీజ్ చేస్తాం

ప్రజాభూమి, హిందూపురంటౌన్




బాణసంచ వ్యాపారులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు అతిక్రమించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వెంకటేషు, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పేర్కొన్నారు. దీపావళీ పండుగను పురస్కరించుకుని పట్టణంలో లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న 56 మంది వ్యాపారులతో శనివారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేషు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తహసిల్దార్ తో పాటు మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, అగ్నిమాపక అధికారి ప్రభాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చట్ట విరుద్ధంగా లైసెన్స్ లేకుండా దీపావళీ పండుగకు మందు, గుండు సామాగ్రి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. టపాసుల అమ్మకానికి అనుమతులు పొందిన దు కాణాదారులు వారి దుకాణాల వద్ద తప్పని సరిగా షాపుల వద్ద నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా జనసంచార స్థలాల్లో విక్రయాలు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మందు, గుండు సామాగ్రి రహస్యంగా తయారు చేస్తున్నట్లు గమనిస్తే 100, 112కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. దుకాణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరి పేర్లను అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందన్నారు. అనుమతులు వచ్చిన అనంతరం టపాసుల ట్రాన్స్ పోర్టు చేసుకోవాలన్నారు. దుకాణాదారులకు ఎంజిఎం పాఠశాల మైదానంలో తాత్కాలిక స్థలాలను కేటాయించడం జరుగుతుందన్నారు. కేటాయించిన స్థలంలో నిబంధనల మేరకు షెడ్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీనికన్న ముందే పురపాలక శాఖకు చెల్లించాల్సిన ఎన్ క్రోచ్ మెంట్ పన్నుతో పాటు ట్రేడ్ లైసెన్స్ పొందిన అనంత రం షాపులను ఏర్పాటు చేయాలన్నారు. దుకాణదారులు సిండికేట్ గా మారి టపాసులను అధిక ధరలకు విక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న 56 మందికి లాటరీ విధానం ద్వారా స్థలం కేటాయించారు. ఈ సమా వేశంలో ఆర్.ఐ.అమరేంద్ర, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అధికారులు పాల్గొన్నారు.

# కలియుగ వైకుంఠానికి పాదయాత్ర

## -జెండా ఊపి ప్రారంభం-విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని బాలాజీనగర్ లో వెలిసిన వెంకటేశ్వర దేవాలయం ఆధ్వర్యంలో శనివారం కలియుగ వైకుంఠం తిరుమలకు పాదయాత్ర బృందం బయలుదేరింది.ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సమక్షంలో వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, పాదయాత్ర బృందం కన్వీనర్ సి.వెంకటేష్ ఆధ్వర్యంలో 4 వ తిరుమల తిరుపతి పాదయాత్ర బృందం బయలుదేరింది. ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులకు. పాదయాత్ర బృందం సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎంతో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర బృందం ఆలయ ప్రదర్శన గావించి గోవిందా గోవిందా అనే నామస్మరణంతో తిరుమల తిరుపతికి పాదయాత్ర బృందం బయలుదేరింది. ఈ సందర్భంగా జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, ప్రసాద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. కాగా వారం రోజులపాటు వివిధ ప్రాంతాల గుండా భజనలు, సంకీర్తనలు చేసుకుంటూ వచ్చే శనివారం కలియుగ వైకుంఠం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరుగుతుందని పాదయాత్ర బృందం కన్వీనర్ వెంకటేష్ తెలిపారు. ఇదిలా ఉండగా పాదయాత్రకు బయలుదేరిన బృందానికి రూ.9 వేలు విరాళంగా అందించి శివాలయం కమిటీ సభ్యులు తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు.పట్టణంలోని త్యాగరాజు నగర్ లో వెలిసిన శివాలయం కమిటీ సభ్యులు గోవింద రెడ్డి,అశోక్ కుమార్, జనార్దన్ రెడ్డి, సత్యప్ప, వెంకటప్ప, రమణ, తదితరులు తిరుమల తిరుపతి పాదయాత్ర బృందం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## -సమయ పాలన పాటించకపోతే కఠిన చర్యలు

## -సచివాలయ తనిఖీలో ఎంపిడిఓ సరస్వతి

ప్రజాభూమి, హిందూపురంటౌన్



సచివాలయ సిబ్బంది సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఓ సరస్వతి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శనివారం రూరల్ మండల పరిధిలోని కిరికెర 1, 2, 3 సచివాలయాలను ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారు, ఎంత మంది హాజరు అయినారు తదితర విషయాలను పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ ఉద్యోగులు తప్పని సరిగా సమయ పాలన పాటించాలని, ఉద యం, మధ్యాహ్నం, సాయంత్రం ప్రతి ఒక్కరూ బయోమెట్రిక్ హాజరు వేయాలని సూచించారు. అదే విధంగా ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కుగా ప్రబలే అవకాశాలు ఉన్నాయని, అందరూ గ్రామాల్లో అందుబాటులో ఉండి, ప్రతి ఇంటిని సందర్శించి కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి వ్యక్తిగత ఇంకుడు గుంతలు (వ్యక్తిగత సోక్ ఫిట్స్) అవసరమైన ఇళ్లను పరిశీలించి ప్రతిపాదనలు తీసుకోవాలని, ఏ గ్రామంలో కూడా పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా త్రాగు నీటిని పరీక్ష చేయించాలని. రోజు వారి పారిశుద్ధ్య పనులు నిర్వహించి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు దుర్మరణం - "అనంత"లో విషాదం

## - లారీ, కారు ఢీకొనడంతో దుర్ఘటన

ప్రజాభూమి, అనంతపురము





అనంతపురం జిల్లాశింగనమల మండల పరిధిలోని నాయనపల్లి క్రాస్ వద్ద శనివారం సాయంత్రం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. తాడిపత్రి వైపు నుంచి అనంతపురం వస్తున్నకారు టైరు పగిలి లారీనిఢీకొనడంతో ఘోర ప్రమాదం జరిగిందని తెలుస్తోంది.కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు కారులో ఇరుక్కు పోయి సంఘటన స్థలంలోనే మృతిచెందారు. మృతులు అందరూ అనంతపురం ఇస్కాన్ టెంపుల్ కు చెందిన వారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.తాడిపత్రి పట్టణంలో ఇస్కాన్ నగర సంకీర్తనకు వెళ్లి తిరిగి అనంతపురం వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో సంతోష్, షణ్ముక్, వెంకన్న, శ్రీధర్, ప్రసన్న, వెంకీ మృతి చెందారు. ఈ దుర్ఘటనతో బాధితు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# చౌళూరు పీహెచ్ సి ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

ప్రజాభూమి, హిందూపురంటౌన్



హిందూపురం రూరల్ పరిధిలోని చౌళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్యాధికారిణి మంజువాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలియ తిరిగి కాన్పుల వార్డు, రోగుల రికార్డ్ లు, ల్యాబ్ రూమ్ క్షుణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టిక, ఓపి హాజరు పట్టిక, వైద్య ఆరోగ్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆస్పత్రికి వచ్చే బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారిణి మంజువాణి వైద్యులకు, వైద్య సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ వాటి నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పీహెచ్ సిలో కాన్పులు బాగా జరిగాయని, భవిష్యత్తులో మరింత పురోగతిని సాధించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు బీవీ చంద్రశేఖర్, శాంతకుమారి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
అన్నమయ్య జిల్లా తిరుపతి

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ...

**- లక్ష రూపాయలు కట్టి శాశ్వత సభ్యత్వ నమోదు చేసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని...**

**- 100 రూపాయలతో సభ్యత్వం 5 లక్షల రూపాయల ప్రమాద బీమా...**

ప్రజాభూమి, చంద్రగిరి:



మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మొదటిసారిగా లక్ష రూపాయలు చెల్లించి టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు చేసుకోవడం జరిగిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. యర్రావారిపాలెం మండలం, నెరబైలు పంచాయతీకి చేరుకున్న ఎమ్మెల్యేకి శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. మహిళలు మంగళ హారతులతో, యువకులు గుమ్మడికాయతో దిష్టి తీసి గ్రామంలోకి ఆహ్వానం పలికారు. టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ 26వ తేదీన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం శ్రేణులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్క కార్యకర్తకి చేరవేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఇతరులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన ఎంవి రమణ.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



జంగారెడ్డిగూడెం ఆర్డిఓగా నియమితులైన ఎంవి రమణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన రమణ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జంగారెడ్డిగూడెం డివిజన్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన ఎంవి రమణకు అభినందనలు తెలియజేశారు. మంగళగిరిలోని సిసిఎల్ఎ లో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేసిన ఎంవి రమణ జంగారెడ్డిగూడెం ఆర్డివోగా నియమితులైనారు.

# బాలికలు ఉన్నతంగా ఆలోచించాలి.. ఉన్నతంగా మెలగాలి... - ఎస్సై దుర్గా మహేశ్వర రావు.

ప్రజాభూమి బుట్టాయగూడెం.



బాలికలు అన్ని విషయాలలో ఉన్నతంగా ఆలోచించాలని, మరింత ఉన్నతంగా మెలగాలని పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డి.దుర్గా మహేశ్వరరావు హితవు పలికారు. మండలంలోని తెల్లంవారిగూడెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఎస్సై దుర్గా మహేశ్వరరావు మాట్లాడుతూ బాలికలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలనిఅన్నారు. తమకు పరిచయం లేని వ్యక్తులతో చనువుగా మెలగరాదని, ఒంటరి ప్రదేశాలకు వెళ్లరాదని అన్నారు. ఎవరైనా అభ్యంతరకరమైన శరీర భాగాలను తాకినప్పుడు, వెంటనే నిరోధించాలని, ఆ సమాచారాన్ని తరగతి ఉపాధ్యాయురాలికి గాని తల్లిదండ్రులకు గాని తెలియపరచాలని సూచించారు. తల్లితండ్రులు తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఎన్నో కలలు కంటారని, ఎంతో త్యాగం చేస్తారని, అటువంటి తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడం తమ బాధ్యతగా విద్యార్థులు భావించాలని అన్నారు. బాలికలు తమ లక్ష్యసాధనలో ఎన్నో అవాంతరాలను ఎదుర్కోవలసి వస్తుందని అందుకు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని తెలిపారు. విద్యార్థినులు తమ భవిష్యత్తు కోసం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరడానికి ఉన్న అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి వసుంధరమ్మ, ఉపాధ్యాయునులు కె. గంగాదేవి, బి.శారద, కె నీలమ్మ, కె.మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ రవాణాశాఖలో స్మార్ట్‌కార్డులు

ప్రజా భూమి గాజువాక

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా వాహనం కొనుగోలు చేసేవారికి.. లైసెన్స్ తీసుకునేవారికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. కొత్త వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లెసెన్సు తీసుకునేవారికి అందించే డీఎల్ కార్డులు మళ్లీ జారీ చేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ స్మార్ట్ కార్డులను అందించే విధానాన్ని పక్కన పెట్టింది. ఈ మేరకు స్మార్ట్‌కార్డుల జారీకి సిద్ధమయ్యారు.. నవంబరు మొదటి వారం నుంచి వాహన్, సారథి పోర్టల్‌లో ఈ కార్డుల కోసం ఆప్షన్ అందుబాటులోకి వస్తుంది. దీని కోసం రూ.200 ఫీజుతోపాటు, స్పీడ్‌పోస్టు ఛార్జి రూ.35 ఆన్‌లైన్‌లోనే వసూలు చేస్తారు. స్మార్ట్‌కార్డుల సరఫరాకు టెండర్లు పిలిచేందుకు రవాణాశాఖ ఫైల్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపింది. అక్కడి నుంచి క్లియరెన్స్ రాగానే టెండర్లు పిలిచి, వెంటనే కాంట్రాక్టర్‌ను ఎంపిక చేయన%ా

# విశాఖ జిల్లా రెవిన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి.హెచ్. భవాని శంకర్.

ప్రజా భూమి గాజువాక

విశాఖ జిల్లా రెవిన్యూ అధికారి మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గా శ్రీ బి.హెచ్ భవాని శంకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ నెల 24 న శ్రీ బి.హెచ్ భవాని శంకర్ ను విశాఖ జిల్లా రెవిన్యూ అధికారిగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన శనివారం విశాఖ జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్ నుండి భాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ బి.హెచ్ భవాని శంకర్ కు కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేస్తున్న కె. మోహన్ కుమార్ చిత్తూరు డిఆర్వోగా బదిలీ అయ్యారు.

# మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ ని మర్యాద పూర్వకంగా కలిసిన మత్స్యకార నాయకులు

ప్రజా భూమి గాజువాక:



విశాఖపట్నం జిల్లా దసపల్లా హోటల్ లో మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ గారిని హోటల్ దసపల్లా లో రాష్ట్ర మత్స్యకార నాయకులు ,ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ,సర్పంచ్ ముత్యాలమ్మపాలెం ,చింతకాయల సూజాత ముత్యాలు మర్యాద పూర్వకంగా కలిసి సాలువతో సత్కరించారు ,ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు ,చింతకాయల అప్పారావు ,ఒలిశెట్టి అప్పలరాజు,కణితి చినసోమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని...

**ఘన స్వాగతం పలికిన నాయకులు, కార్యకర్తలు...**

**పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, అధికారులు...**

**ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష...**

ప్రజాభూమి,చంద్రగిరి:



యర్రావారి పాలెం మండలం, తలకోనలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులను అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు కండువా కప్పి, పూలమాలతో సత్కరించి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల పేరు మీద, పులివర్తి నాని కుటుంబ సభ్యుల పేరు మీద అర్చన చేయించారు. ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో, దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆలయ అధికారులు దీవించారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను ఎమ్మెల్యేకు అందించారు. అనంతరం ఆలయ అర్చకులు, అధికారులు, మండల నాయకులతో కలసి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు చేసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ చల్లడం ట్యాంకులు శుభ్రం చేయడం తాగడానికి మంచినీరు వంటి సౌకర్యాలను దగ్గరుండి పర్యవేక్షించాలని అధికారులకు తెలిపారు. ఆలయ సమీపంలో ఉన్న కోనేరు పునర్నిర్మాణానికి నిధులను అంచనా వేయించారు. తొందరలోనే పనులు ప్రారంభించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు - 2024:-

**స్థానిక పోలీస్ మైదానం లో ఓపెన్ హౌస్ (ఆయుధాల ప్రదర్శన).. వ్యాసరచన పోటీలు, డిబేట్ కాంపిటీషన్స్.**

**దేశం కోసమే ఈ దేహమని ప్రజల కోసమే మా ప్రాణమని అమరులైన పోలీసులను స్మరించుకుంటూ ఘనంగా అంజలి ఘటించిన పాఠశాల విద్యార్థులు.**





ప్రజా భూమి,చంద్రగిరి:

ప్రతి ఏటా అక్టోబర్ 21 ని పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, అయితే ఆ ఒక్క రోజే ఎందరో పోలీస్ సోదరులు అమరులైన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటే సరిపోదు కాబట్టి వారి యొక్క ప్రాణ త్యాగాలను గురించి ప్రజలందరికీ తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను అక్టోబర్ 21 నుండి అక్టోబర్31వ తేదీ వరకు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు పలు రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం స్థానిక పోలీస్ మైదానం నందు ఓపెన్ హౌస్(ఆయుధాల ప్రదర్శన) కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఓపెన్ హౌస్:**

జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ అడ్మిన్ వెంకట్రావు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఓపెన్ హౌస్ కార్యక్రమానికి విచ్చేసిన పాఠశాల విద్యార్థులతో అదనపు ఎస్పీ కుశలంగా ముచ్చటిస్తూ, వారికి ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల ఆయుధాలు, పోలీసు పరికరాలు, వాటి పనితీరు గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అడ్మిన్ వెంకట్రావు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 21వ తేదీ నుండి 31 తేదీ వరకు జిల్లాలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతూ ఉంది. అందులో భాగంగా 26.10.2024 %ు% 27.10.2024 వ తేదీలలో తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఓపెన్ హౌస్ ఆయుధాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

పోలీసులు అనునిత్యం విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి వాటిని పోలీసు వారు ఏ సందర్భంలో ఎలా ఉపయోగిస్తారో అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

ముఖ్యంగా వీటిని ఆయుధాలుగా పరిగణించ కూడదని పోలీస్ వారు ఆత్మ రక్షణ కొరకు వాడే పరికరాలుగా మాత్రమే చూడాలన్నారు. సహజంగా పోలీస్ వారు అతి క్లిష్టమైన పరిస్థితులలో తప్ప ఈ ఆయుధాలను వాడరన్నారు. అలాగే ఆయుధాలు ఎలా పనిచేస్తాయో తెలుపుతూ, వాటి వలన ఉపయోగాలు గురించి విద్యార్థులకు వివరించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఆయుధాలను ఎలా వాడుతారో కూడా క్లుప్తంగా వివరించారు.సమాజం కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోరి విధి నిర్వహణలో ఎందరో పోలీసు వారు అహర్నిశలు శ్రమించి మృతి చెందారని వారు చేసిన ప్రాణ త్యాగాలను గుర్తించుకోవడం మనందరి బాధ్యత అని, ఆ స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేయడమే ముఖ్య ఉద్దేశంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.

విద్యార్థులు ఉత్సాహంగా ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొని పోలీసు వారు ఉపయోగించే ఆయుధాలు గురించి, వారు ఆయుధాలను ఏ విధంగా ఉపయోగిస్తున్నారో ఆత్రుతగా తెలుసుకున్నారని అదనపు ఎస్పీ తెలిపారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా సమాజ శ్రేయస్సు కోసం శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేస్తున్న త్యాగాలను తెలుసుకున్నామని, ఈ ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగపడిందని అందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**వ్యాసరచన పోటీలు మరియు డిబేట్ కాంపిటీషన్స్:**


పాఠశాలల/ కళాశాల విద్యార్థులకు, నిపుణుల పర్యవేక్షణలో రోల్ ఆఫ్ యూత్ ఇన్ ప్రివెన్షన్ ఆఫ్ సైబర్ క్రైమ్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు, బృంద చర్చలు పోటీలు నిర్వహించడం జరిగింది. అదే సమయంలో సమాంతరంగా పోలీసులకు మరియు పోలీసుల పిల్లలకు “ఛాలెంజెస్ టు పోలీస్ ఇన్ ద ప్రజెంట్ ఎన్విరాన్మెంట్” అనే అంశంపై వ్యాసరచన పోటీలు, బృంద చర్చలు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన మొదటి ముగ్గురికి ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సాయుధ దళం శ్రీనివాసరావు, డీఎస్పీలు శ్రీలత మహిళా పిఎస్, చిరంజీవి ఏఆర్, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది మరియు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీవారోత్సవాలు... సంక్షేమ బాటకు వాస్తవ రూపం...

**వాడవాడలా పల్లె పండుగలు పనులు ప్రారంభాలకు శ్రీకారం...**

**ఎన్నికలవేళ ఇచ్చిన హామీలకు నేడు కార్యరూపం...**

**పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని ..**



ప్రజాభూమి, చంద్రగిరి:

గ్రామాలలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలులో భాగంగా పల్లె పండుగతో అభివృద్ధి మెండుగా నిర్వహించటానికి కృషి చేస్తున్నమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో” భాగంగా పల్లట పండుగతో అభివృద్ధి మెండుగా యర్రావారిపాలెం మండలం, నెరబైలు పంచాయతీ, చింటగుంట పంచాయతీలలో 2 కోట్ల 70 లక్షల 80 వేల రూపాయలు గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే నాని శనివారం భూమి పూజ చేసి, శిలాఫలకాలకు ప్రారంభోత్సవం చేశారు. ముందుగా

పసుపులేటివారిపల్లి ,చింతకాయల హరిజనవాడలలో గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల నాయకులు యువత పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ జయ జయ నినాదాలతో తమ అభిమాన నాయకుడైన నానికి ఘన స్వాగతం పలికారు. మహిళలు కర్పూర నీరాజనాలతో దిష్టి తీసి గ్రామాలలోకి ఆహ్వానించారు. నాయకులు శాలువాలు కప్పి, గజమాలలు వేసి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతించారు. దళిత వాడలలో తిష్ట వేసి ఉన్న సమస్యలను పల్లె ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తుల కోరిక మేరకు పలు సమస్యలను పరిశీలించారు. సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలకు భూమి పూజ చేశారు. ప్రతి గ్రామంలోనూ పేరుపేరునా నాయకుల పలకరించి యోగక్షేమాల విచారించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో ఆయన మాట్లాడుతూ పంచాయితీ వారోత్సవాలతో సంక్షేమ బాటకు వాస్తవ కార్యరూపం కల్పిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీలకు నిధులు అందించిన వాటిని గత వైసిపి ప్రభుత్వం పక్కదారి పట్టించిందని తెలిపారు. గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా పట్టించుకోకపోవడంతో పలు సమస్యలు ఏర్పడ్డాయని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో గ్రామాల అభివృద్ధిని పరుగులు పెట్టించటానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పంచాయతీరాజ్ శాఖ ను అప్పగించారని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిగా గుర్తించిన పవన్ కళ్యాణ్ పంచాయితీలకు జీవం పోస్తూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాలలో వీధి లైట్లు, తాగునీరు, డ్రైనేజ్ కాలువలు, స్మశానం, కమ్యూనిటీ హాల్, బస్ సౌకర్యం కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. 21వ అఖిల భారత పశుగణన ఆంధ్ర ప్రదేశ్ పోస్టర్ ను ఆవిష్కరించారు.

**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కార్యరూపం:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యరూపం ఇచ్చి అమలు చేయటానికి వడివడిగా అడుగులు వేస్తున్నారని ఎంయల్ఏ నాని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించినట్లుగా 4 వేల రూపాయల పింఛన్ పంపిణీ, మెగా డీఎస్సీ పై సంతకం, లాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, దీపావళి నుండి ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఉచితం వంటి సూపర్ సిక్స్ పథకాల అమలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. తాను మీ అందరి వాడని, మీరు చూపిన అభిమానంతో గెలిచానని మీ సమస్యల పరిష్కారానికి అన్నివేళలలో సిద్ధంగా ఉంటానన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన స్థానిక నాయకుల ద్వారా నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి పరిస్కరిస్తాను అని తెలిపారు. కోట్ల రూపాయల మౌలిక వసతుల పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు, మహిళలు, యువత, అధికారులు పాల్గొన్నారు.



## ఎల్ఐసి ఏజెంటుగా మంచి ప్రతిభ కనబరిచిన ఏజెంట్ కు సతీ సమేతంగా సన్మానం



ప్రజాభూమి పోరుమామిళ్ల: పోరుమామిళ్ల మండలం మార్కాపురం గ్రామానికి చెందిన గంధం విజయభాస్కర్ ఎల్ఐసి ఏజెంటుగా విధులు నిర్వహిస్తున్నారు. 2024, 25 ఆర్థిక సంవత్సరంలో ఎల్ఐసి ప్రవేశపెట్టిన కాంపిటీషన్లో బిజినెస్ లో మంచి ప్రతిభ కనపరచినందుకు కడప డివిజనల్ సేల్స్ మేనేజర్ సాల్మన్ రాజు, బద్వేల్ శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ జనార్దన్ లు ఏజెంట్ గంధం భాస్కర్ స్వగృహానికి వెళ్లి సతీ సమేతంగా వారిని శాలువాలతో ,పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## కోదండ రాముని దర్శించుకున్న 11 బెటాలియన్ కమాండర్



ప్రజా భూమి ఒంటిమిట్ట: ఆంధ్ర అయోధ్యగా పేరుగాంచిన కోదండ రామాలయాన్ని శనివారం నాడు భాకరాపేట 11 బెటాలియన్ కమాండర్ నాగేశ్వరప్ప కుటుంబ సమేతంగా కోదండ రాముని దర్శించుకున్నారు టీటీడీ అధికారులు, ఆలయ సిబ్బంది సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ విశిష్టతను అర్చకులు వివరించారు తీర్థప్రసాదాలు అందజేశారు పురాతన ఆలయం పై చిత్రించి ఉన్న రాతి శిల్ప సంపదను తిలకించారు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ అంశంపై అవగాహన - విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు




ప్రజాభూమి, వేంపల్లె

పోలిసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ది రోల్ ఆఫ్ యూత్ ఇన్ ప్రివెన్షన్ ఆఫ్ సైబర్ క్రైమ్ అంశంపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్కేవ్యాలీ ఎస్సై భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. అనంతరం ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల నిస్వార్థ సేవలు గౌరవించి, వీరి కుటుంబాలకు మద్దతు, ధైర్యాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే సైబర్ క్రైమ్ నివారణలో యువత ముఖ్యపాత్ర పోషించాలన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణ పోరాటంలో చురుగ్గా పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దీప్తి, అధికారులు విశ్వనాథ్ రెడ్డి, రమేష్, గోవర్ధన్, తిరుపతిరెడ్డి, అనిల్ రెడ్డి, అపర్ణ, సుబ్బరాయుడు, ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

## కెరియర్ అవేర్నెస్ పై అవగాహన- ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్




ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్ ఆధ్వర్యంలో కెరీర్ అవేర్నెస్ ప్రోగ్రాం ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రేమానందరెడ్డి యాటిట్యూడ్ ట్రైనర్ మరియు యోగా టీచర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు పూర్తి అయిన తర్వాత ఉండే ఉద్యోగ అవకాశాలను ఏ విధంగా పొందాలి క్రమ శిక్షణగా మెలగి తమ భవిష్యత్తును బంగారు బాటగా మలుచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో విధుల పట్ల విధ్యార్థులకు అవగాహన



ప్రజాభూమి, వేంపల్లె

కడప జిల్లా యస్పి, మరియు పులివెందుల యస్ డి పీవో గారి ఆదేశాల మేరకు వేంపల్లి పోలీస్ స్టేషన్ లో సీఐ సురేష్ రెడ్డి పర్యవేక్షణలో విధ్యార్థులకు పోలీసుల విధుల పట్ల అవగాహన కల్పించినట్లు వేంపల్లి ఎస్ఐలు తిరుపాల్ నాయక్, రంగారావు లు పేర్కొన్నారు. అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఉషా కిరణ్ హైస్కూల్ విద్యార్థులను పోలీస్ స్టేషన్ కు పిలిపించుకుని కేసుల నమోదు, రిసెప్షన్, రైటర్ డ్యూటీ, పిర్యాదు చేయడానికి ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వస్తే ఎవరిని సంప్రదించాలి, ట్రాఫిక్ వైలేషన్ తదితర అంశాలపై విధ్యార్థులకు తెలియజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషాకిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్ రమణారెడ్డి, విధ్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ నర్రెరెడ్డి తులసిరెడ్డి



ప్రజాభూమి, వేంపల్లి

ఇసుక ట్రాక్టర్ ఢీకొని మృతి చెందిన గంగాధర్ రెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పరామర్శించారు. శనివారం వీరపునాయునిపల్లి మండలం మొయిల్లచెరువు గ్రామానికి చెందిన తండ్రి, కొడుకు కందుల రమణారెడ్డి, కందుల గంగాధర్ రెడ్డి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వేంపల్లె –గండి క్షేత్రం మధ్య ఇసుక ట్రాక్టర్ ఢీకొని కందుల గంగాధర్ రెడ్డి మృతి చెందారు. కందుల రమణారెడ్డికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసిన తులసిరెడ్డి వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో గంగాధర్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులను తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలబెట్టాలి

### తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి వంద రూపాయలతో ఐదు లక్షల ప్రమాద బీమా సభ్యత్వ నమోదు చేసిన బీటెక్ రవి



ప్రజాభూమి, పులివెందుల

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పులివెందులను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలని ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. పులి వెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం టిడిపి పరిశీలకుడు ఆదినారాయణ తో కలసి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ప్రారంభించారు. టీడీపీ సభ్యత్వ నమోదుకు ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా రూ. 100 రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీలో సభ్యత్వాన్ని బీటెక్ రవి తీసుకున్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించింద న్నారు. ప్రతి నాయకుడు మండలాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని, రాష్ట్రంలో పులివెందులను మొదటి స్థానంలో నిలబెట్టే విధంగా లక్ష కు పైన సభ్యత నమోదులు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ స్థాయిలో మండల స్థాయిలో కష్టపడితే సులువైన పని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చి నాలుగు నెలల్లోనే సూపర్ సిక్స్ పథకాలలోని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం , డ్వాక్రా మహిళలకు రుణాలు, పెంచినపింఛన్లు,ఉచిత ఇసుక, ఇవ్వడం జరిగిందన్నారు. వంద రూపాయలతో సభ్యత్వం చేస్తే ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తిస్తుం దన్నారు. సభ్యత్వం నమోదు చేసిన రోజు నుండే ఈ ఇన్సూరెన్స్ ప్రక్రియ అమలులోకి వస్తుందన్నా రు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఏపీ పురోగమిస్తుంది అన్నారు. పులివెందుల నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు. వంద రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం, విద్య, వైద్య, ఉపాధి కోసం సాయం అందించనుంది తెలుగుదేశం పార్టీఅన్నారు. పులివెందుల నియోజకవర్గం లో గతంలో ఉన్న సభ్యత్వాలు కంటే రికార్డు స్థాయిలో ఈసారి టీడీపీ సభ్యత్వాలు నమోదు చేసి చూపించా లన్నారు.తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అంతా ఉద్యమస్ఫూర్తితో సభ్యత్వాలు నమోదు చూసుకొని అందరితో నమోదు చేయించాలిఅని ఆయన కోరారు. పులివెందుల నియోజకవర్గం లో ఎక్కువ సభ్యత్వాలు చేస్తే రాష్ట్రం పులివెందుల వైపు చూస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనకు కావలసిన పనులు అన్ని నెర వేరుస్తారన్నారు.పులివెందుల నియోజకవర్గం లో నాయకులు కార్యకర్తలు పడుతున్న కష్టాల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ సభ్యత్వ నమో దు కార్యక్రమం అయిపోయిన తర్వాత పులివెందు లపై ప్రత్యేక దృష్టి సారిస్తా అని చెప్పడం జరిగింద న్నారు. అనంతరం టిడిపి ముఖ్య నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయించుకున్నా రు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పార్థసారధి రెడ్డి, దేవి రెడ్డి సంజీవ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, ముని రెడ్డి, ఆన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం






ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల మండలంలోని తిమ్మారెడ్డిపల్లె పంచాయతీలోని చిన్న కప్పలపల్లెలో శ్రీరామ సాయి సేవా సమితి మరియు ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రయాన్స్ హాస్పిటల్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తోకలపల్లె, తిమ్మారెడ్డిపల్లె, పెద్ద కప్పలపల్లె చిన్న కప్పలపల్లె తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. డాక్టర్ మౌనికరెడ్డి, డాక్టర్ చిత్తా అమితా రెడ్డి దాదాపు 300 మంది పైగా రోగులను పరిశీలించి వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా బ్రయాన్స్ హాస్పిటల్ ఫౌండర్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గ్రామంలో శ్రీరామ సాయి ఫౌండేషన్ చైర్మన్ కాటసాని వెంకటరెడ్డి, ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ దియ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మందులు అందించడం కోసం ఆర్థిక సాయం చేస్తామని ముందుకు వచ్చి వైద్య శిబిరం ఏర్పాటు చేయమని మా సహకారం కోరడం జరిగింది. మా సంస్థ నుండి ఇద్దరు వైద్యులు పదిమంది వైద్య సిబ్బంది తో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ శిబిరంలో మంచి స్పందన లభించడం, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడం సంతోషకరమైన విషయమన్నారు. వాతావరణం సరిగా లేకపోవడంతో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాటసాని వెంకటరెడ్డి తన సొంత పంచాయతీలో మెడికల్ క్యాంపుకు అవసరమైన మందులకు ఆర్థిక సాయం అందిఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ చిత్తా గిరిప్రణీత్ రెడ్డి, కో చైర్మన్ చిత్తా ప్రజ్వలరెడ్డి,వైద్య సిబ్బంది భాష, నాయబ్, మురళి, సాగర్,రియాజ్,రాజేశ్వరి, ప్రభావతి గ్రామస్తులు రాయపాటి సుబ్బరామిరెడ్డి, అంకాల గుర్రప్పడు, డాకాల బాలగురయ్య, మోటపోతుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పిన చంద్రబాబు ప్రభుత్వం- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



ప్రజాభూమి,వేంపల్లె

విద్యుత్ ఛార్జీల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పిందని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం, తగ్గిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాగా విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా ఏకంగా ఒకేసారి వినియోగదారులపై రూ. 6073 కోట్లు అదనపు భారాన్ని మోపిందన్నారు. వచ్చే నవంబర్ నుంచి జనవరి వరకు ఈ భారాన్ని మోయాలని, ఇప్పటికే విద్యుత్ బిల్లులు కట్టలేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. విద్యుత్ తీగలు పట్టుకోవాల్సిన అవసరం లేదని, బిల్లు ముట్టుకుంటేనే షాక్ కొడుతుందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రభుత్వానికి ప్రజలు షాక్ ట్రీట్మెంట్ ఇస్తారు.. తస్మాత్ జాగ్రత్త! అని హెచ్చరించారు.

## ఇంధనం మరియు విద్యుత్ ఛార్జీలు వినియోగదారుల నుం డి వసూలు చేయడం సరైనది కాదు

### కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి



ప్రజా భూమి, కడప సిటీ :

గత ప్రభుత్వం ఐదు సంవత్స రాల కాలంలో వివిధ రూపాల లో మోపిన విద్యుత్తు, ఇతర భారాలను తగ్గిస్తామని, చార్జీ లు పెంచబోమని ఇరవై ఇరవై నాలుగు ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మూడు నెలలకే స ర్దుబాటు చార్జీలను పదిహేను నెలల లోపల సేకరించాలని రూ.ఆరు వేల డేయిబ్బ్ మూ డు కోట్ల విద్యుత్ భారాన్ని పెం చాలని నిర్ణయించడాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అ మే తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలతో, మరోప క్క ఉపాధి సన్నగిల్లి ఆదాయా లు తగ్గడంతో తీవ్ర ఇబ్బందు లు పడుతున్న ప్రజలపై ఇలా విద్యుత్ బారాల మోపడం అ మానుషమని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎప్పటికై నా సమస్యను పరిశీలించి ప్రజ ల ప్రయోజనాల కోసం ఇంధ నం,విద్యుత్ కొనుగోలు ధర స ర్దుబాటు ఛార్జీలు వినియోగదా రుల నుండి వసూలు చేయడం మానుకోవలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చెస్తుంది అని ఎన్ డి విజయ జ్యోతి అన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నిందారోపణలు తగ దు

### వైఎస్సార్సీపీ రీజినల్ కో ఆర్డినే టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




ప్రజా భూమి, కడప సిటీ :

కడప పట్టణ వైఎస్ఆర్ సీపీ ఆఫీసునందు విలేకర్ల సమావే శంలో వైఎస్ఆర్సిపి రీజనల్ కో ఆర్డినే టర్ పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి మాట్లాడుతూ, వారి పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు.నియోజకవర్గ ఇన్చా ర్జిల సూచనలను తీసుకుని జి ల్లా కమిటీలు ఏర్పాటు చేస్తా మని,సమర్థులైన వ్యక్తులకు ప దవులు ఇవ్వనున్నట్లు ప్రకటిం చారు.విద్యుత్ చార్జీల విషయం లో పచ్చ పత్రికలు సైలెంట్గా ఉండి,జగన్ మీద దోషారోపణ లు చేస్తున్నాయని విమర్శించారు. చంద్రబాబు హయాంలో రూ. 6 వేల కోట్ల భారం ప్రజలపై వేసినప్పటికీ,ఇప్పుడు దీనికి జ గన్ కారణమని చెప్పడం అన్య యం అని వ్యాఖ్యానించారు.వ రదలు,ఇతర అంశాలపై కూడా జగన్ మీద అభూత కల్పనలు చేస్తున్నారనితెలిపారు.రైతులకుసంబంధించినవ్యవహారాల్లో, క్రాప్ ఇన్స్యూరెన్స్ బాధ్యతను రైతులపైనే వేయడం అన్నది వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ వ్యతిరే కంగామాట్లాడే దుష్ప్రచారమని ఆయన అభిప్రాయపడ్డారు. షర్మిల గురించి మాట్లాడుతూ,ఆమెచంద్రబాబురాసిచ్చినస్క్రిప్ట్ చదువుతోందని,ఆ కేసులు పరి ష్కారం అయ్యే వరకు షేర్లు బ దిలీ జరగవని,ఆమె ప్రయత్నా లు జగన్ని దెబ్బతీయడానికి మాత్రమే ఉద్దేశ్యపూర్వకమని పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డివిమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించండి డి.పి.ఓ. రాజ్యలక్ష్మి



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండల గ్రామపంచాయతీలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు మరియు వసతులను పరిశీలించి ప్రజా సమస్యల వేదిక లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని డిపిఓ రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం నాడు ఒంటిమిట్ట సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ సెక్రటరీలు లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల వేదికలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలపై దృష్టి సారించాలని వెంటనే పరిష్కరించేందుకు సెక్రటరీలు కృషి చేయాలని ఆమె అన్నారు ముందుగా ఆంధ్ర అయోధ్యగా పేరుగాంచిన శ్రీ ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని దర్శించుకున్నారు ఆలయ అధికారులు టీటీడీ సిబ్బంది గౌరవంగా స్వాగతం పలికారు రామాలయంలో సీత రామ లక్ష్మణ మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రధాన అర్చకులు ఆలయ విశిష్టతను వివరించి తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమశేఖర్ ఈవోపీఆర్డి సుధాకర్ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తకు తొలిమెట్టు

ప్రజాభూమి, తాడిపత్రి:



తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యకర్తకు తొలిమెట్టు అని తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి నియోజకవర్గానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం తాడిపత్రిలో శాసనసభ్యులు జేసీ ఆష్మిత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్త సోమశేఖర నాయుడుకి సభ్యత్వం అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటున్న కార్యకర్తల కోసం, వారి కుటుంబ సభ్యుల భరోసా కోసం పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. వంద రూపాయలతో సభ్యత్వం తీసుకున్న వారికి అయిదు లక్షల ప్రమాద బీమా, సాధారణ మరణానికి పది వేల రూపాయలు, మట్టి ఖర్చుల కోసం ఇస్తారని తెలిపారు. విద్య, వైద్య, ఉపాధి సహాయం అందిస్తుందని తెలియజేశారు. తెలుగు దేశం పార్టీ సభ్యత్వం కార్యకర్త కుటుంబానికి భరోసా అన్నారు. టీడీపీ నేతలు వార్డు, గ్రామాల్లో సభ్యత్వ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని శాసనసభ్యులు జేసీ ఆష్మిత్ రెడ్డి సూచించారు.

## లేపాక్షి లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి తో పాటు కొండూరు తదితర గ్రామాలలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఈడిగ ఆదిమూర్తి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఇటీవల మంత్రి సమక్షంలో బిజెపి పార్టీలోకి చేరిన ఈడిగ ఆదిమూర్తి గత కొద్ది రోజులుగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి తన వంతు ఒక ప్రణాళికను రూపొందించుకున్నారు. అందులో భాగంగా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాలతో, లేపాక్షి మండల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి సహకారంతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈడిగ ఆదిమూర్తి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నానన్నారు. సభ్యత్వ నమోదు తర్వాత కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటా ప్రచారం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతానన్నారు. బిజెపి అభివృద్ధికి తాను నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన లేపాక్షిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆయన చేపట్టారు.

## రేపు గుంతకల్లులో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

**- గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**

ప్రజాభూమి, అనంతపురము



ఈనెల 28వ తేదీన గుంతకల్లులో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఒక ప్రకటనలో తెలిపారు. గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కు సంబంధించి గుంతకల్లు ఆర్డీవో కార్యాలయంలో ఈనెల 28వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉంటుందన్నారు. రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరి స్తారన్నారు. గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతపురం కలెక్టరేట్లో... అలాగే అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ద్వితీయ స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

ప్రజాభూమి,మడకశిర:




తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం మడకశిర నియోజకవర్గంలో నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పేస్వామిలు ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..టీడీపీ సభ్యత్వం ఉంటే పార్టీలో, ప్రభుత్వంలో పదవులు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రమాద శావత్తు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని అన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు ను ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోరికార్డు స్థాయిలో సభ్యత్వాలు చేసి చూపిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప. తదితర స్థానిక టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## స్మశానానికి భూమి కేటాయింపు - తహసిల్దార్

ప్రజాభూమి, ముదిగుబ్బ



మండలంలోని పోడారాళ్లపల్లి తండా గ్రామానికి సంబంధించి హిందూ స్మశాన వాటికకు ప్రభుత్వం భూమిని కొనుగోలుచేసి ఇచ్చేలా శనివారం జరిగిన గ్రామసభలో తీర్మానం చేసినట్లు తహసిల్దార్ నారాయణస్వామి తెలిపారు. ఎన్.హెచ్ 342 విస్తరణలో భాగంగా కోల్పోయిన స్మశాన వాటిక బదులు ప్రభుత్వం భూమి కేటాయించే వరకు రహదారి పనులు జరగనివ్వమని ప్రజలు అడ్డుకోవడంతో రెండు రోజుల క్రితం ధర్మవరం ఆర్డీవో మహేష్ గ్రామానికి వచ్చి విచారణచేసి వెళ్లారు. వారి ఆదేశాల మేరకు గ్రామసభలో తీర్మానం చేయడం జరిగిందని, స్మశానానికి గాను 1.20 ఎకరముల భూమిని కొనుగోలు చేయనున్నట్లు వారు తెలిపారు. ఇక ఎన్.హెచ్ 342 పనులు జరిగేలా ప్రజలు సమ్మతించినట్లు తాసిల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భాయ్, ఎన్ హెచ్ అధికారులు ఉన్నారు.

## ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ మీటింగ్ హాల్లో శనివారం వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2002 అండ్ రూల్స్ 2007 జిల్లా స్థాయి సలహా కమిటీ అండ్ జిల్లా రిజిస్టరింగ్ అథారిటీ కమిటీ సంయుక్త సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి ఆసుపత్రి నిర్వాహకులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం వైద్య ఆరోగ్య శాఖలో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ ఆసుపత్రుల అసోసియేషన్స్ అప్నా, ఐయంఏ డాక్టర్స్ జిల్లాలోని కొన్ని గ్రామాలను దత్తకు తీసుకోవాలని, స్త్రీలకు, చిన్న పిల్లలకు వైద్య సేవలు అవసరమైన గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



గుర్తించిన ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కమిటీకి సంబంధించి ఒక వాట్సప్ గ్రూపును తయారు చేయాలని, దానిలో కమిటీ సభ్యులు సూచనలు, సలహాలు ఒకరికి ఒకరు చర్చించుకుని జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని, అన్ని ఆసుపత్రి నందు డిస్ప్లే బోర్డులు ఉంచాలని, అందులో సమయము, డాక్టర్ చదివిన సర్టిఫికెట్లు వివరాలు, ఎన్ని రూమ్స్, బెడ్స్, వాష్ రూమ్స్ ఆసుపత్రికి సంబంధించిన తదితర అంశాలను ఉండేలా చూడాలన్నారు. అలాగే జిల్లాలోని 528 ఆస్పత్రులకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయు విధంగా ఎక్స్ ఎల్ షీట్ నందు నమోదు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ వైద్యులు, ప్రవేట్ వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది సమష్టిగా కృషిచేసి జిల్లాలోని ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నిలవాలని, మెరుగయిన వైద్య సేవలు అందించాలని, మరి ముఖ్యంగా మహిళలు, శిశువులకు సంబంధించి వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే విధంగా చూసి అనంతపురం జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని ఆ విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీకృష్ణ, అప్నా ప్రెసిడెంట్ డాక్టర్ విజయకుమార్, డాక్టర్ తామస్ రెడ్డి, డాక్టర్ శ్రీనాథ్, ఆర్ డి టి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవి ప్రసాద్ రావు, లీగల్ అడ్వైజర్స్ రామ్ కుమార్, కన్స్యూమర్ ఫోరం కృష్ణమూర్తి, ఎన్జీవో భానుజా, జిల్లా సమైక్య అధ్యక్షులు షాకుంభి, ఉపాధ్యక్షులు రాధమ్మ, వైద్య శాఖ డెమో త్యాగరాజు, ఆరోగ్య విద్య అధికారి గంగాధర్, ఆరోగ్య బోధకులు వేణు, విజయ్ కుమార్,వెంకటేష్, శ్రీకాంత్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

### 156 మంది రోగులకు వైద్య పరీక్షలు

ప్రజా భూమి, లేపాక్షి:

మండల కేంద్రమైన లేపాక్షి లోని ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో జనసేన పార్టీ యువ నాయకులు లోకేష్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం జరిగింది. ఈ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని హిందూపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్, తెలుగుదేశం పార్టీ లేపాక్షి మండల కన్వీనర్ జయప్పలు ప్రారంభించారు. అనంతపురం పట్టణానికి చెందిన మార్క్ ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు నాగరాజు, ఆర్గనైజర్ వినోద్ కుమార్ల నేతృత్వంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన ఈ వైద్య శిబిరంలో 156 మంది రోగులు పాల్గొన్నారు. రోగులకు ఈసీజీ, ఏకో పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఇందులో 25 మంది రోగులను గుండె శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు. ఎంపిక చేసిన వారిని అనంతపురంలోని మార్క్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా గుండె ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ హిందూపురం నియోజకవర్గం ఇన్చార్జి ఆకుల ఉమేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అధిక ఖర్చుతో కూడిన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన యువ నాయకుడు లోకేష్ ను ఆయన అభినందించారు. అంతేగాక ఇటువంటి వైద్య శిరాల ద్వారా గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, ప్రజల్లో వైద్య



శిబిరాల పట్ల మరింత అవగాహన పెంచేందుకు వైద్య ఆరోగ్యశాఖ కూడా సహకరించాలన్నారు. ప్రజల్లో వైద్యం పట్ల చైతన్యం తీసుకువచ్చేందుకు మొదటి ప్రయత్నం చేసిన జనసేన యువ నాయకులు లోకేష్ ను అభినందించారు. ఇటువంటి వైద్య శిబిరాలను మండలంలో మరిన్ని ఏర్పాటు చేయాలని కన్వీనర్ జయప్ప యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్ కుమార్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు చక్రవర్తి, నాయకులు కొల్లగుంట శేఖర్, నరేష్, మల్లికార్జున, బిజెపి నాయకులు బద్రి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిసి గిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా రంగానికి వెళ్లేలా ప్రోత్సహించండి

**తల్లిదండ్రులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**
**ఎస్కేయూ ఇంటర్-కళాశాలల టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**
**ప్రతి విద్యాసంస్థలో పీఈటీలు, క్రీడా సామాగ్రి ఉండేలా చూస్తా**

ప్రజాభూమి (ఎస్కే యూనివర్సిటీ), అనంతపురము

తల్లిదండ్రులు తమ పిల్లల్ని క్రీడల వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో శనివారం ఎస్కేయూ ఇంటర్ కళాశాల టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులతో ఆయన గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులందరినీ పరిచయం చేసుకున్నారు. టోర్నమెంట్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే అవసరమని అభిప్రాయపడ్డారు. ఇతర దేశాల్లో క్రీడలకు చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రత్యేకంగా కొన్ని కళాశాలలో కూడా నడుపుతున్నారన్నారు. ఈ మార్పు మన దేశంలో కూడా రావాలని ఆయన ఆకాంక్షించారు. తనకు కూడా వ్యక్తిగతంగా క్రీడలంటే చాలా ఇష్టమని, ఇప్పటికీ సమయం దొరికినప్పుడు క్రికెట్ ఆడుతుంటానన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే, భవిష్యత్ లో ఉద్యోగ అవకాశాలు కూడా పొందవచ్చన్నారు. విద్యార్థులు ఈ




పోటీల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. చాలా చోట్ల కళాశాలలు విద్యా సంస్థల్లో పీఈటీలు, క్రీడా సామాగ్రి లేదంటున్నారని తన దృష్టికి వచ్చిందని.. ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్క విద్యా సంస్థలో పిఈటితో పాటు క్రీడా సామాగ్రి ఉండే విధంగా చొరవ తీసుకుంటానన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు అన్ని రకాలుగా తాను అండగా ఉంటానని.. వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు వెళ్లేందుకు తనవంతుగా కృషి చేస్తారని ఎంఎల్ఏ దగ్గుపాటి హామీ ఇచ్చారు.

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలి

**-ఎన్టీఆర్ వైద్య సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని**
**-సూపరింటెండెంట్, ఆర్ఎంఓ ప్రతి వార్డు పరిశీలన చేయాలి**
**-జిల్లా అసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

ప్రజాభూమి, హిందూపురంటౌన్

జిల్లా అసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించి, ఇతర ప్రాంతాలకు సిఫార్సు చేసే సంఖ్యను తగ్గించాలని వైద్యులకు జిల్లా కలెక్టర్, అసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శనివారం జిల్లా అసుపత్రి లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అసుపత్రుల కో ఆర్డినేటర్ తిప్పేంద్ర నాయక్, హిందూపురం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లింగన్న, హిందూపురం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, ఆర్ ఎం ఓ డాక్టర్ డేవిడ్ రాజు, కమిటీ మెంబర్లు విద్యాసాగర్, శ్రీదేవి, లక్ష్మీ నరసింహ, ఎన్టీఆర్ వైద్య సేవ ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, పెనుకొండ ఆర్డీఓ ఆనంద కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15 అంశాలతో కూడిన అజెండాపై చర్చించి, అమోదం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ, మెడికల్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓలు ఇద్దరు అసుపత్రిలోని ప్రతి వార్డు క్షుణ్ణంగా పరిశీలన చేసి, రోగులతో కలిసి వారికి అందే వైద్య సేవల గురించి ఆరా తీసి వారికి నాణ్యమైన వైద్య సేవలను అందే విధంగా చూడాలన్నారు. అత్యవసర చికిత్స విభాగంలో వైద్యులు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని తెలిపారు. ఆసుపత్రిని, పరిసరాలు, పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇకపై ప్రతి రెండు నెలలకు ఒక సారి నాలుగో శుక్రవారం అభివృద్ధి కమిటీ సమావేశం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్య సేవలను విస్తృత పరుస్తూ స్పెషలిస్ట్ డాక్టర్లు ద్వారా ఇంకా మెరుగ్గా రోగులకు సేవలందించి దాని ద్వారా వచ్చిన నిధులతో ఆసుపత్రి అభివృద్ధికి, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. శిశు, మాతృ మరణాలు సంభవించకుండా మెరుగైన వైద్య సేవలు అందించి, శిశు మాతృ మరణాలు తగ్గించే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఓపి, ఐపి సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు. చిన్న చిన్న జబ్బులకు అనవసరమైన రెఫర్ లను చేయకుండా జిల్లా ఆసుపత్రిలోనే వైద్యం అందించే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎ పి ఎం ఐ ఎన్ డి ని నిధులతో మాతా,శిశు అసుపత్రి పై అంతస్తులో నూతనంగా నిర్మాణం



చేస్తున్న క్రిటికల్ కేర్ బ్లాకు పనులను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే నెల నాటికి అందుబాటులోకి తీసుకొచ్చి సేవలు అందే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సైతం ఆసుపత్రి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలపడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు కూడా ఆసుపత్రిని నిరంతరం సందర్శించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు గురించి మీ నుంచి సలహాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి మ్యాపును అనుపత్రి ప్రవేశం ద్వారా ప్రదర్శించాలని తెలిపారు. ఆసుపత్రికి సంబంధించిన సిటిజన్ చార్టును పదర్శించాలి, ఎన్టీఆర్ వైద్య సేవలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. అసుపత్రిలోని ప్రతి ఒక్క డాక్టర్ సాయంత్రం నాలుగు గంటల వరకు ఖచ్చితంగా విధుల్లో ఉండాలన్నారు. ఇదే సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బందితో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు అసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం కలెక్టర్ అసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ, గతంలో సబ్ కలెక్టర్, ఆర్డీవో, సమీక్ష సమావేశాలలో అభివృద్ధి పనులపై కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని,వాటిని సమీక్షా సమావేశంలో ఆమోదించడం జరిగిందన్నారు. మాతా,శిశు విభాగంలో వచ్చే గర్భిణీలను కనీసం పరీక్షలు సైతం చేయకుండానే వైద్యులు రెఫర్ చేస్తున్నారని, మధ్యాహ్నం తర్వాత వైద్యులు అందుబాటులో ఉండరని అడిగిన ప్రశ్నకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ పరిశీలన చేసి, రెఫర్ సంఖ్యను తగ్గించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో పాటు వైద్యులు మధ్యాహ్నం సైతం అందుబాటులో ఉండే విధంగా చూస్తామన్నారు. ఈ సమావేశంలో వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677